
## తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదాం



16లో.. స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 3, జూన్, 2023 16 పేజీలు





2 లో..

## ఫోర్జరీ సంతకంతో ప్రభుత్వ ఉద్యోగం

వెరిఫికేషన్ సమయంలో బయటపడ్డ బండారం

విచారణ చేస్తున్న అధికార యంత్రాంగం

డిఎంఅండ్‌హెచ్‌ఓ సంతకంతో స్టాఫ్‌నర్సు పోస్టింగ్

ప్రేక్షక పాత్రలో వైద్య ఆరోగ్య శాఖ

భూపాలపల్లి, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంతకంతో స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకం చేసి ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి అడ్డంగా దొరికిన సంఘటన జిల్లాలో జరిగింది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంచలనంగా మారింది.

## ఆరడుగుల గొయ్యి తీసి పాతేస్తానన్నాడు



2 లో..

### మాజీ ఎమ్మెల్యే రేవూరి ముందు రైతుల ఆవేదన

### ప్రభుత్వ పెద్దల అండదండలతో చెలరేగిపోతున్న జడ్పీటీసీ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

భూమి జోలికొస్తే ఆరడుగుల గొయ్యి తొవ్వి పాతేస్తానని, ఆ గొయ్యిపై నుంచి దర్జాగా రోడ్డు నిర్మాణం చేస్తానని జెడ్పీటీసీ సంగులాల్ బెదిరిస్తున్నాడని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వివాదాస్పద భూమిని పరిశీలించారు. భూమిని కోల్పోయిన రైతులతో మాట్లాడారు. భూమి తనదని ఏ అధికారి వచ్చినా భూమి ఇచ్చేది లేదని, అడ్డొస్తే తొలగిస్తానని బెదిరిస్తున్నట్లు రైతులు ఆయనకు తెలిపారు.



2 లో..

## రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపుతున్న సంక్షేమ పథకాలు

### ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పోరాటాల అమరుల త్యాగాల పునాదులపై కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా తన ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో సాధించుకున్న తెలంగాణ నేటితో పదేళ్లకు చేరుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.









# ఫోర్జరీ సంతకంతో ప్రభుత్వ ఉద్యోగం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా స్థాయి అధికారి సంతకంతో నియామక ఉత్తర్వును తయారు చేసి ఓ నిరుద్యోగి నుండి లక్ష రూపాయలను వసూలు చేసి నకిలీ పత్రాలను అందజేసిన వైన ం ఇటీవల వెలుగు చూసింది. నకిలీ నియామక పత్రాల తతంగం తెలియని అమాయక నిరుద్యోగ మహిళ జయశంకర్ భూపాలపల్లి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంకు వచ్చి పత్రాలను అందజేయగా అసలు విషయం బయటపడింది. ఒరిజినల్ పత్రాలు కాకాండా జిరాక్స్ పత్రాలతో వచ్చి తనకు ఉద్యోగం వచ్చిందని చెప్పగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నకిలీ అని చెప్పటంతో తాను నమ్మి మోసపోయానని బయటపెట్టింది. జిల్లాలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఒకరు తనను నమ్మించి స్టాఫ్ నర్సు ఉద్యోగం ఇప్పిస్తామని తన నుండి లక్ష తీసుకొని ఉత్తర్వ కాఫీని అందజేసారని వాపోయింది. దీంతో అసలు కథ బయటపడింది. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందటంతో విచారణకు ఆదేశించినట్లు సమాచారం..

### వివరాలు ఇలా ఉన్నాయి :

జిల్లాలోని మహాదేవ్‌పూర్‌కు చెందిన స్వరూప అనే నిరుద్యోగ మహిళ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో స్టాఫ్ నర్సు పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల కాగా ధరఖాస్తు చేసుకుంది. ఈవిషయం తెలుసుకున్న ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కింది స్థాయి ఉద్యోగి అట్టి ఉద్యోగంను ఇప్పిస్తామని సదరు మహిళను నమ్మించి లక్ష రూపాయలను తీసుకొని నకిలీ ఆర్డర్‌ను చేతిలో పెట్టాడు. అట్టి ఆర్డర్ కాపీని తీసుకున్న మహిళ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జాయిన్ కావటం కోసం అందజేశారు. అట్టి ఆర్డర్ కాపీ ఒరిజినల్ కాకుండా జిరాక్స్ కాపీ కావటంతో అనుమానం వచ్చిన అధికారులు ఆరా తీసారు. అప్పటికే స్టాఫ్ నర్సుల కోసం నోటిఫికేషన్ విడుదల కావటంతో పాటు ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. అట్టా జాబితాలో స్వరూప పేరు లేకపోగా డిఎంఅండ్‌హెచ్‌ఓ సంతకంతో కూడిన జిరాక్స్ ఉత్తర్వు కాపీ తీసుకురావటంతో అనుమానం వచ్చిన అధికారులు విచారణ చేపట్టారు.

దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. తన వద్ద డబ్బులను తీసుకున్న వ్యక్తి నకిలీ ఆర్డర్ కాపీని ఇచ్చాడని తెలుసుకున్న నిరుద్యోగ మహిళ ఆందోళనకు గురై వివరాలను సదరు అధికారులకు వివరించింది. ఈ మేరకు లిఖిత పూర్వకంగా కలెక్టర్‌కు పిర్యాదు చేయాలని, అసలు సూత్రదారిపై విచారణ చేపడుతామని పేర్కొన్నారు.

### రికార్డులను సీజ్ చేసిన కలెక్టర్ ...?

100 పడకల ఆసుపత్రిలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామక ప్రక్రియలో జరుగుతున్న తతంగం విషయంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. నిమాకం విషయంలో పారదర్శకంగా చేపట్టడం లేదని, నిరుద్యోగుల నుండి పలు ఆరోపణలు వస్తున్నాయని, ఈ నియామకం విషయంలో పలువురు ఉద్యోగులు నిరుద్యోగుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేసారనే ఆరోపణల నేపద్యంలో కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్‌ఓ పై అసహనం వ్యక్తం చేయటంతో పాటు పలుమార్లు నియామక ప్రక్రియను స్వయంగా పరిశీలన చేయటం జరిగింది. అయినప్పటికి డిఎంఅండ్‌హెచ్‌ఓ పేరుతో నకిలీ సంతకాలు చేసి సాఫ్ నర్సు నియామకం చేసినట్లు ఆర్డర్ కాపీ బయటకు రావటంతో కార్యాలయంను సందర్శించిన కలెక్టర్ సంబందిత రికార్డులను సీజ్ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### విచారణ చేపడుతున్నాం : డాక్టర్ శ్రీరాం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

స్టాఫ్ నర్సు ఉద్యోగం విషయంలో నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చిన విషయంలో సదరు ఉద్యోగిపై విచారణ కొనసాగుతున్నది. నిరుద్యోగ మహిళకు నా సంతకంతో ఒరిజినల్ ఆర్డర్ కాపీ కాకుండా జిరాక్ట్ మాత్రమే ఇచ్చారు. ఒరిజినల్ కాపీ లేనందున చట్టపరంగా చర్యలు తీసుకోవటం లేదు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకుపోయాము.

## రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపుతున్న

# సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలువేసి అమరవీరుల స్థూపం వద్ద మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు జనగామ జిల్లా అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. జిల్లాలో గత దశాబ్ధ కాలంగా కొనసాగుతున్న అభివృద్ధిని వివరించారు. తెలంగాణకు ఉద్యమ నాయకుడే సీఎం కావడంతో అనతి కాలంలోనే అన్నిరంగాల్లో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో గత తొమ్మిదేళ్లుగా అన్ని వర్గాల అభ్యున్నతికోసం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాకముందు జనగామ జిల్లా కరువుప్రాంతంగా ఉండేదని, వచ్చిన తరువాత నాలుగు లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు అందిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చడం జరిగిందన్నారు. అలాగే రైతుంధు, రైతుభీమాపథకాలను ప్రవేశపెట్టి రైతన్నలకు ఆసరాగా నిలిచారని, సబ్సిడీ విత్తనాలు అందచేయడమే కాకుండా వ్యవసాయ యాంత్ర పరికరాలు సబ్సిడీకింద అందచేస్తున్నారని, పంటరుణాలు అందించడం జరిగిందన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కులవృత్తులను ప్రోత్సహించి లక్షలాదిగా గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా రైతులను ప్రోత్సహించడానికి వివిధ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు రాయితీ ఇస్తు ఆయిల్‌ఫామ్‌ను జిల్లాలో సాగులోకి తెచ్చామన్నారు. మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తు జిల్లాలో నాలుగువేల పైచిలుకుగా చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో రాయితీతో 31లక్షల విలువైన చేప, రొయ్యపిల్లలను వదలడం జరిగిందన్నారు. అలాగే వారికి వివిధ రకాల సబ్సిడీ వాహనాలు అందించడం, ప్రమాద బీమా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ ఏర్పాటుతో జిల్లాలో సాగు, తాగునీటి ఎద్దడిని నివారించినట్లు తెలిపారు. ఆరోగ్యరంగంలో ఎన్నో రికార్డులను ప్రభుత్వం ఈ ఎనిమిదేళ్లలో సాధించిందన్నారు. జిల్లాలోని 12మండలాల్లో 281 గ్రామపంచాయతీల్లో రైతువేదికలు, ఆసరా పెన్షన్లు అందచేయడం, కళ్యాణలక్ష్మీ, వైకుంతధామాలు, రైతుకళ్ళాలు, క్రీడాప్రాంగణాలు, తెలంగాణకు హరితహారం తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. అదేవిధంగా విద్య, స్త్రీ సంక్షేమానికి అనేక రూపకల్పనలు చేకూర్చిందని మంత్రి వివరించారు. అదేవిధగా పోలీస్‌శాఖ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడానికి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జడ్పీటీసీలు, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ప్రజాప్రతినిదులు, జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ పీ.సీతారాం వివిధ శాఖల అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆరడుగుల గొయ్యి తీసి పాతేస్తానన్నాడు

(మొదటి పేజీ తరువాయి..)

రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో పాటు రాజకీయ నాయకుల అండదండలు ఉన్న వ్యక్తి భూమిని కబ్జా చేస్తుంటే రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఎలా జరుగుతుందో తెలుస్తుందని రేవూరి అన్నారు.

### రైతులకు అండగా ఉంటా..

భూమిని పరిశీలించిన అనంతరం అక్రమంగా ఎలాంటి అనుమతులూ లేకుండా నిర్మిస్తున్న 50 ఫీట్ల రోడ్డును పరిశీలించారు. అంతేకాకుండా వందల ట్రాక్టర్ల చెరువు మట్టిని అక్రమంగా డంపింగ్ చేసిన స్థలాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అధికారులు స్పందించకపోతే పోరాటం చేస్తామన్నారు.


### పారదర్శకంగా సర్వే చేయాలి

చంద్రుగొండ, తూర్పుతండా, చింతనెక్కొండ శివారులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అధికారులు పారదర్శకంగా సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని లెక్కకట్టాలని తెలిపారు. ఆక్రమణకు గురైన భూమిని రైతులకు అందించాలి. 13 ఎకరాల భూమిని రైతులకు పట్టా చేయాలన్నారు. అలాగే అక్రమంగా మట్టి రవాణా, రోడ్డు నిర్మాణాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలిపారు. సోమవారంలోగా రైతులకు న్యాయం చేయకపోతే సుమారు 50 కుటుంబాలతో తహశాల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని రేవూరి హెచ్చరించారు.

## 35వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా స్వామి

ఖిలావరంగల్, జూన్2, ప్రభాతవార్త

35వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా శివనగర్‌కు చెందిన కనుగంటి స్వామిని వరంగల్‌తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనకు పదవి అప్పగించినందుకు నిబద్దతో, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. తనకు అధ్యక్ష పదవి రావడానికి కృషిచేసిన 35వ డివిజన్ కార్పోరేటర్ సోమిశెట్టి ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పోరేటర్‌ను స్వామి సత్కరించాడు. తనకు సహకరించిన నాయకులు నగేష్, సత్యం, శ్రీనివాస్, ఆలీ, కోటేశ్వరమ్మ, సుధాకర్, చిరంజీవి, అప్పి,రాంబాబు,రమేజ్,కృతజ్ఞతలు తెలిపారు.



## దశాబ్ది ఉత్సవాల వేళ...ఈ నిర్లక్ష్యమేల..?!

### బస్టాండ్‌లోనే పడి ఉన్న తెలంగాణతల్లి విగ్రహం రంగులకు కూడా నోచుకోని అమరవీరుల స్థూపం





గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నవేళ గూడూరులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని, అమరవీరుల స్తూపాన్ని పట్టించుకోని పరిస్థితి నెలకొని ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణతల్లి విగ్రహం ఏర్పాటు చేయగా అంగడి కార న్ర్‌పై తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ఏర్పాటు చేసారు. రాష్ట్ర సాధన ఏర్పాటు తర్వాత ఇవి క్రమంగా నిరాదరణకు గురవుతున్నాయి. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా మూడేళ్ల క్రితం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న తెలంగాణతల్లి విగ్రహాన్ని తీసి బస్టాండ్ ప్రాంగణంలో ఉంచారు. అప్పటికే ఆ విగ్రహం చెయి ఒకటి విరిగిపోయింది. తిరిగి ఏర్పాటుకు అనుకూలంగా లేని పరిస్థితిలో కనీసం విగ్రహాన్ని బస్టాండ్ ప్రాంగణంలో నుండి తీసి వేరే చోట భద్రపరచే దిశగా అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించకపోవడం గమనార్హం. దీంతో దుమ్ము కొట్టుకుపోతున్న ఈ విగ్రహం క్రమంగా శిథిలమయే ్య స్థితికి చేరింది. ఇక దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో తెలంగాణ అమరులను అడుగడుగునా తలుచుకుంటున్నప్పటికీ ఇక్కడ ఉన్న అమరవీరుల స్తూపానికి ఉత్సవాల సందర్భంగా కనీసం రంగులు వేసే దిశగా కూడా చర్యలు చేపట్టలేకపోయారు. ఇప్పటికైనా ఈ పరిస్థితిపై దృష్టి సారించి ఈ దాశాబ్ది ఉత్సవాల సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసి వేరే చోట భద్రపరచడంతో పాటు అమరవీరుల సూ ్థపానికి రంగులు వేసి వీలుంటే సీరియల్ బలు ్బలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## అంబేద్కర్‌ను మరిచిన బిఆర్ఎస్ నాయకులు

ఐనవోలు,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం సిద్దించడానికి మూలకారణమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు గుర్తించకపోవడం పట్ల మండల ప్రజలు అంబేద్కర్ వాదులు నిరాశకు గురయ్యారు.మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను నాయకులు గౌరవించకపోవడం పట్ల వారి తీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.బిఆర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడతో పార్టీ పట్ల ఉన్న శ్రద్ద అంబేద్కర్‌పై లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కమిషనరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వరంగల్ ప్రభాతవార్త జూన్ 2:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ కమిషనర్ కార్యాలయం భవనం పై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా చిన్నారులకు సిబ్బందికి మిరాయిలు అందజేసి రాష్ట అవతరణ దినోత్సవ శాభాకాంక్షలు తెలియజేశారు.

## హసన్‌పర్తిలో బిఆరెస్ పతాకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరూరి

హసన్‌పర్తి ప్రభాతవార్త జూన్ 2:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హసన్‌పర్తి మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీత, జడ్పీటీసీ రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ అంచూరి విజయ్, సీతంపేట ఎంపీటీసీ బండారి రజిత చేరాలు, సర్పంచ్ జనగాం శరత్, గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, బిఆరెస్ నాయకులు బనార్దన్, భగవాన్ రెడ్డి, బాషబోయిన రని, రాజయ్య, శ్యామ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**మేనేజర్ కాసుల జయ ప్రకాశ్**

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**

డిసిసిబి బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ములుగు బ్రాంచ మేనేజర్ కాసుల జయ ప్రకాశ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బ్యాంకులో శుక్రవారం బ్యాంకు సాధించిన ప్రగతి వివరముల కరపత్రాన్ని బ్యాంకు ఖాతాదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో ఉన్న రైతులకు, ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు రుణాలందించి సేవలందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



బ్యాంకులో డిపాజిట్ లపై అత్యధిక వడ్డీ 7.25 నుండి 7.75 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. పీఎంజెజెబివై / పీఎంఎస్‌బివై ద్వారా రూ. 2 లక్షల వరకు బీమా సౌకర్యం ఉందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా డెయిరీ, పౌల్ట్రీ, వాహ, మార్టిగేజ్, హోం లోన్స్, మరియు గ్రామీణ విద్యార్థులకు విద్యా రుణాలు సులభతరంగా మంజూరీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే గోల్డ్ లోన్స్ పై అతి తక్కువ వడ్డీకే శీఘ్రముగా ఋణం మంజూరీ చేసి చెలి ్లస్తున్నామని మేనేజర్ జయ ప్రకాశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ తో పాటు, నోడల్ ఆఫీసర్ బొప్పిశెట్టి హరిత, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది స్రవంతి, రాజేశ్వరి, సరిత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలి

**పౌర స్పందన వేదిక నేతలు శంకర్ రావు, రాజయ్య**



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని పౌర స్పందన వేదిక అధ్యక్షులు కరేటి శంకర్ రావు, ప్రధాన కార్యదర్శి నల్లెల రాజయ్యలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావం తరువాత సిఎం వందకు పైగా బీసీ, ఎస్సీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలు, కళాశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. అయితే వీటికి సొంత భవనాలు లేకపోవడం, మౌళిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు, నిర్వాహకులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన దశాబ్ది ఉత్సవాల మొదటి రోజే అద్దె చెల్లించడం లేదని ఎసీ ్స గురుకుల కళాశాల భవనం యజమాని సిబ్బందిని బయటకు పంపి తాళం వేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తున్న క్రమంలో స్వంత భవనాలు ఏర్పాటు చేసి వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీలో యువతకు ప్రముఖ స్థానం



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**

పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే యువతకు పార్టీలో ప్రముఖ స్థానం కల్పిస్తామని, మండల యువజన విభాగాలు రద్దు చేయడం జరిగిందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. త్వరలో మండలాల వారీగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని, ములుగు జిల్లాలో క్రియాశీల యువతకు ప్రముఖ స్థానం కల్పించి గుర్తింపు ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం పూర్తి సమయం కేటాయించి ఎన్నికల వ్యూహ రచనలో తనతో పాలుపంచుకునే యువతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యవర్గం పూర్తిస్థాయిలో ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు.

## గోపాల మిత్రలకు కనీసం వేతనం చెల్లించాలి

**జడ్పీ చైర్మన్‌కు వినతి పత్రం అందించిన గోపాల మిత్రలు**



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**

గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పశువులకు వైద్యం చేస్తూ సేవలందిస్తున్న గోపాల మిత్రలకు పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం ఇప్పించాలని జడ్పీ చైర్మన్‌కు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గత 23 సంవత్సరముల నుండి సేవలందిస్తున్నామని, తమ వేతనాన్ని రూ. 3500 ల నుండి రూ. 8500 ల వరకు పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అయితే తమకు ఉదో ్యగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు ఎం. రాంబాబు, ఎం. శ్రీనివాస్, ఇ. సత్తిరెడ్డి, ఐ. రాంబాబు, బి. వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ పోస్టర్ ఆవిష్కరణ

**పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ములుగు జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్**

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో దశాబ్ద కాలంగా విద్యా రంగం జిల్లాలో జరిగిన ప్రగతిపై రూపొందించిన గోడ పత్రికను ప్రభుత్వ చీఫ్ విప్ ఎం.ఎస్ ప్రభాకర్ రావు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యల చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్‌లు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలం, ఆర్డీఓ కార్యాలయంలో డీఆర్వో కూతాటి రమాదేవి, డిఎంఅండ హెచ్ఓ కార్యాలయం డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, జిల్లా పశువైద్య కార్యాలయంలో డా. విజయ భాస్కర్, పాల్గొన్నారు.

## వార్త టౌన్ రిపోర్టర్ అనారోగ్యంతో మృతి

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :**


సమాజ సేవకుడు, వార్త టౌన్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న సంద బాబు తీవ్ర అనారోగ్యం కారణంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సామాజికి సేవకునిగా ఆయన ములుగు ప్రాంతంలో ఎంతో మందికి ఆపద్బాంధవుడై ఆదుకున్నారు. మాతా పితా వెల్ఫేర్ సొసైటీని, వితంతు ఒంటరి మహిళల వెల్ఫేర్ సొసైటీని స్థాపించి ఎంతో మందికి ఆసరగా నిలిచారు. ఈ నేపథ్యంలో గత 12 ఏళ్లుగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూనూ పొగాకు ఉత్పత్తులపై తీవ్రంగా ఉద్యమించారు. ఆరోగ్య పరిస్థితి విషమించగా ఆయనను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్ర్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని రాజుపేట సిఎం కెసిఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 10వ దవబ్ది వేడుకలు పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు పోలిన హరిబాబు, మండల నాయకులు ఎడ్లపల్లి నరసింహారావు, కర్రి శ్యాంబాబు, గుండేటి రాజుయాదవ్, చదలవాడ సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రి శ్రీను, సయ్యద్ హుస్సేన్, కౌసర్, పేరయ్య, రాయసాహెబ్, కేశవ్‌రావు, చదలవాడ శ్రీను, విష్ణు, రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ఐదు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

**కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త**



గుడుంబా తయారీకి వినియోగించే 5 క్వింటాళ్ల నల్లబెల్లం, అర క్వింటా పటికను శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. నవత ట్రాన్స్ పోర్టు వాహనంలో బెల్లం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కేసముద్రంలో వాహనాన్ని ఆపి తనిఖీ చేయాగా అందులో బెల్లంతో పాటు పటిక దొరికిందని ఎస్ఐ తెలిపారు. బెల్లం, పటిక సీజ్ చేసి రవాణాకు భాధ్యులైన మహబూబాబాద్‌కు చెందిన కుమ్మరి నరేష్, శ్రీనివాస్‌లపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వృద్ధుడు మృతి

**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**



ప్రమాద వశాత్తు మంటలోపడి ఒంటికి నిప్పంటుకునిఓ వృద్దుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని రామన్నగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన మామిడి యాదగిరి(70) తన ఇంటి పరిసరాల్లో ఉన్న ఎండిన చెత్తకు నిప్పంటించగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఇంట్లోకి వ్యాపించాయి. దీంతో యాదగిరి చెట్టుకొమ్మల సహాయంతో మంటలను ఆర్పివేసే క్రమంలో కొమ్మలు కాలుకు తట్టుకుని మంటల్లో పడడంతో ఒంటికి నిప్పంటుకుని మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం డీకొని సుభాష్ విగ్రహం ధ్వంసం

**నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త**



పట్టణంలోని సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని గుర్తు తెలియని వాహనం డీకొనడంతో విగ్రహం స్వల్పంగా ద్వసంమైంది. శుక్రవారం మధ్యాహ్నం అటువైపుగా వెళుతున్న వాహనం డీకొనడంతో విగ్రహం చెయ్యి భాగం ద్వంసమైనట్లు స్థానికులు తెలిపారు.

## ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, జూన్ 2, ప్రభాతవార్త**

ఈ నెల 4, 5, 6వ తేదిల్లో నర్సంపేట పట్టణంలో జరిగే ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్లీనరికి సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 4వ తేదిన నర్సంపేట పట్టణంలోని రామ్‌రాజ్ టాకీస్ ప్రాంగణంలోని మహాబహిరంగ సభ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడంతో పాటు అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, నాయకులు, దిండు బాబు, కొమురయ్య, బండి కోటి, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

## - పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరించిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త– హన్మకొండ:**

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు హనుమకొండ జిల్లాలో శుక్రవారం గనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదిక చదివారు. హనుమకొండ జిల్లా అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నదని అన్నారు. అమరుల త్యాగం వల్లనే తెలంగాణ సాకారం అయిందని, వారి కలలను నేడు తెలంగాణ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్ర మంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి, జిల్లా జడ్పి చైర్మన్ డా.సుధీర్ కుమార్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్, కూడా చైర్మన్ సుం దర్‌రాజ్‌యాదవ్, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతిని ధులు ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకు ముం దు రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్క రించుకొని తన క్యాంపు కార్యాలయంలో జెండా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు.

**అమరులకు నివాళ్లు....**

తెలంగాణ రాష్ట్ర అవరతణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై అమరులైన వారికి అమరుల స్థూపం వద్ద ఘన నివాళ్లర్పించారు. తదనంతరం కాళోజి నారాయణరావు, ప్రొఫేసర్ జయశంకర్ సార్ విగ్రహాల వద్ద ఘన నివాళ్లు అర్పించారు.

**కూడా కార్యాలయంలో....**

కూడా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ తన కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్‌సార్ కాళోజి నారాయణరావు, అమరుల ఆశయాల మేరకే తెలంగాణలో పాలన కొనసాగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రభాగాన ఉందని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ నేడు దేశానికి ఆదర్శం అయ్యిందని అన్నారు. ఈ కార్యాలయంలో సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్రావు, సెక్రెటరీ మురళీధర్‌రావు, కూడా ఉద్యోగులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో....**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆవిష్కరించారు. అదాలత్ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జైపాల్, బిజెపి నాయకులు గుజ్జ సత్యనారాయణరావు, కేతిరెడ్డి విజలక్ష్మి, తీగల భరత్‌గౌడ్, పుల్యాల రవీందర్‌రెడ్డి, పుప్పాల రజినీకాంత్‌పటేల్, ఎండిచంద్‌పాషా, గంట దేవేందర్‌రెడ్డి, చల్లా జైపాల్‌రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, మాలోతు నానునాయక్, రామిండ్ల బాబురావు, గైై సారంగపాణి నర్మెట్ట శ్రీనివాస్, పిట్ట భరత్, అమరేందర్‌రెడ్డి, అరణ్యరెడ్డి, శ్రీకాంత్ నిఖిల్‌చోప్రా పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో....**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఇంచార్జి టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యఒఉరాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో....**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసుమద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్యలు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా, మాలోతు శంకర్, కట్టెపాక రవి, బొట్టు బిక్షపతి, మనోహర్, దేవా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# దశాబ్ది ఉత్సవాల్లో పోలీసు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి

## -కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు

**కాటారం, జూన్ 2, ప్రభాతవార్త**



జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ తరపున ఘనంగా నిర్వహించనున్నట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జూన్ 4వ తేదిన సురక్షా దినోత్సవాన్ని నిర్వహించడ జరుగుతుందని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృష్నిఇ, స్నేహపూర్వక విధానాన్ని సమర్థవంతమైన సేవలను వివరించే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖలో జరిగిన సంస్కరణలను వాటి విశిష్టతను సభల ద్వారా, కరపత్రాల ద్వారా తెలియపరుచనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలో పెట్రోలింగ్ కార్స్, బ్లూ కోల్ట్స్, ఫైర్ వెహికిల్స్ తదితరాలతో ర్యాలీ నిర్వహించనున్నట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు. అలాగే సాయంత్రం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బందితో సభలు నిర్వహించిన అనంతరం బండా ఖాన చేయనున్నట్లు తెలిపారు. కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐ పొన్నమనేని రంజిత్ రావు పిలుపునిచ్చారు.

# రైతుల గోడు పట్టించుకునే వారేరి...!

## -అన్నదాతకు అగచాట్లు తప్పవా...?

## -రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన రైతులు

**కాటారం, జూన్ 2, ప్రభాతవార్త**



రైతుల గోడు పట్టించుకునే వారేరి అన్నట్లు గా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందని రోడ్డుపై బైఠాయించి ధర్నా, నిరసన వ్యక్తం చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామం వద్ద కాటారం–మంథని ప్రధాన రహదారిపై ధాన్యం కొనుగోలు విషయంపై నిరసించారు. ఆరుగాలం కష్టపడి పంటను పండించి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుదామంటే అనేక తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు తలెత్తలేదని, రైతుల విషయంలో ప్రభుత్వం, అధికారులు చిన్నచూపు చూడడం సరికాదన్నారు. వెంటనే ధాన్యన్ని కొనుగోలు చేసి లారీల ద్వారా రవాణా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈధర్నా, నిరసన కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రూ.52కోట్లు మంజూరు

**ప్రభాతవార్త – హన్మకొండ**

575 గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకై రూ. 52 కోట్లతో అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయ్యాని టిఎస్ఎన్‌పిడిసిఎల్ వరంగల్ పౌర సంబందాల అధికారి వై.రాజ్‌కుమార్ తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం బహుళార్ధ ఎత్తిపోతల ప్రాజెక్టుపై విద్యుత్ డిమాండ్ మేరకు 3259 మెగా వాట్ల విద్యుత్ సరఫరా అందించామని గోదావరి లాంటి జీవనది ఉన్నప్పటికి నీటి కొరతలో గురైన తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వరదాయినిగా ఉందని అన్నారు. ఎన్‌పిడిసిఎల్ సాధించిన విజయాలను సరైన రీతిలో ప్రదర్శించి అనేక సంస్థలలో పోటీలో అనేక అవార్డులు సాధించడమైనదని తెలంగాణ ఏర్పాటైన నాటి నుండి 40 అవార్డులు సాధించడమైనదన్నారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రైతు వేదిక అవరణలో మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవరణలో పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే నర్సయ్యా, ఊకాల్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంచారపు హరినాథ్ జాతీయ జెండాను ఎగుర వేసి మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, రాయపర్తి ఎంపీటీసీలు బిల్లా రాధికసుభాస్ రెడ్డి, ఐత రాంచందర్, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ ఉస్మాన్, వల్లపు వెంకటేశ్వర్లు,, థౌడిశెట్టి రామరావు, చెవ్వు కాశీనాథం, గుగులోతు జాజు నాయక్, ముద్రబోయిన సుధాకర్, సత్తూరి నాగరాజు, మచ్చ సత్యం, ఎండీ అక్బర్, వేణు, శ్యాం సుందర్, చందు, సతీష్, సింహాద్రి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న నర్సయ్య

**రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త**



మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బత్తుల నర్సయ్య శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్‌లో జరిగిన అవతరణ వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డును అందుకున్నారు.

# ఉత్తమ పరిశోధనలకు పెద్దపీట వేస్తున్న కేయూ



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :** "మంచి, ఉత్తమ పరిశోధనలకు పెద్దపీత వేస్తున్న కాకతీయ విశ్వవిదానయలయం" అని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి బోధనా బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక మోడల్‌గా ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో ఎన్నో విజయాలు సాధించామని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయం న్యాక్ పీర్ టీమ్‌ను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. బ్రిటీష్ వెల్ష్ యూనివర్శిటీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప పరిణామం అన్నారు. అంతర్జాతీయ సదస్సులు జూన్/జూలై మాసంలో నిర్వహిస్తామని, సెప్టెంబర్ నెలలో ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు కూడా ఆతిథ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. బాలికల వసతి గృహాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. విశ్వవిద్యాలయ భూమి ఆవగింజంతం కూడా పోనివ్వబోమని అన్నారు. కాంపౌండ్ గోడ నిర్మాణం మొదటి రెండవ గేటుల మధ్య రోడ్డు విస్తరణ, దినసరి వేతన ఉద్యోగుల వేతనాల పెంపు, పీఆర్‌సీ అమలు, పార్ట్ టైం ఉద్యోగుల కన్వర్షన్, దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణం, పీహెచ్‌డీ కేటగిరి2 ప్రక్రియ పూర్తి ముందు ఉన్న అంశాలు అనానరు. అనంతరం సెనాట్ హాల్‌లో విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వాలంటీర్లు విద్యా హాసిని, అంజలి, కీర్తి, చిరంజీవి, హరిప్రియ, ప్రేమకుమార్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య సుమతి, ఉమా మహేశ్వరి, డాక్టర్ ఎం.నాగేంద్రబాబు, బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో ఆవిర్భావ దినోత్సవం..

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :**



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించిందని, విద్య, వైద్యం కరెంటు, వ్యవసాయం పారిశ్రామిక ఉద్యోగ రంగాలలో గణనీయ ప్రగతిని సాధించిందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమం సకలజనులతోనే సాధ్యమైందని, ముందుగా ప్రగతి రథచనరకాలుగా పేర్కొనబడే ఆర్టీసీ కార్మికులు ముందుగా సకలజనుల ఉద్యమానికి నంది పలికారని వారి తరువాత ఒకరినొకరు అన్ని ఉద్యోగ సంఘాలు అన్ని కార్యాలయాలు మూతపడ్డాయని ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరెన్నికగల ఉద్యమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ నరసింహారావు, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవోపేతంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

**పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, గ్రామ ప్రదాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ రంగు రజిత, మండల మహిళా అధ్యక్షురాలు బరిగెలా విజయ, వార్డు సభ్యులు నాగుల బాబు, అక్కల రేణుక, బుచ్చమ్మ, సీనియర్ నాయకులు చీదురు కిష్టయ్య, చీదురు తిరుపతి, జంగా వీరమల్లు, బిఆర్ఎస్ యువ నాయకులు, చిన్నపెల్లి అజయ్, పోలేపాక కళ్యాణ్, బోట్ల ప్రశాంత్, రఘు, వినయ్, రోహిత్ పాల్గొన్నారు.

## వడ్లకొండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు

**పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త**



పర్వతగిరి మండలం వడ్లకొండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు, వివధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త**

కేయూలో శుక్రవారం జరిగిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 38ద్వారా 5544ఒప్పంద ఉద్యోగస్తులు, అధ్యాపకులను రెగ్యులరైజ్ చేశారు. యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1335మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1335మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండన చేశారు. జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. లేనియెడల కాంట్రా క్టు అధ్యాపకులు పోరాటాలకు సిద్ధంగా ఉండా లని చెప్పి ఆయన పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సం ఘం ప్రధాన కార్యదర్శి ఆర్డి ప్రసాద్, ఉపా ధ్యక్షులు డాక్టర్ నాగయ్య, జాయింట్ సెక్రటరీ జరుపుల చందు లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుశ్రీ, మంజుల, సలహాదారులు ఏటీ బీటీ ప్రసాద్, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ నరసిం హారావు, డాక్టర్ ఓ.రవీందర్, డాక్టర్ అనిల్‌కు మార్, డా.కవిత, డా.వినుత, డా.చీక టి శ్రీనివాస్, డా.శ్రీధర్‌రావు, డా.బి.ప్రియాంక, డా.సు జాత, డా.సునీ త, డా.ఉషాకిరణ్, స్వప్న, భాగ్యలక్ష్మీ, సంతో ష్,కుమార్, విజయ్ ఎకుమార్, దయాకర్, రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భా దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ గాంధీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, బోట్ల మహేంద్ర, అత్తి రేవతి, సరోజన, పిన్నంటి అనిల్ రావు, కందికట్ల అనిల్, కొమ్ము రమేష్, సాంబరాజు, వెంకన్న, పూర్ణచందర్, రవీందర్, శంకర్, లచ్చునాయక్ పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త**



పర్వతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికై మొదటిసారి పర్వతగిరి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా శ్రీమతి శ్రీ ఎర్రబెల్లి స్వర్ణని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎర్రబోయిన సాంబరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మూడు దేవరాజు, పిట్టల లోకేష్, యాకుబ్, దేవరాజు, మనీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త**



కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళాల అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఊకాల్ గ్రామానికి చెందిన పాల సుధాకర్ గౌడ్ ప్రమాదశాత్తు తాటి చెట్టుపై నుండి జారిపడి మరణించగా అతనికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ భీమా ఉన్నందున రెండు లక్షల రూపాయల భీమా చెక్కును మృతుని భార్య చంద్రకళకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్‌తో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు చిర్ర మల్లయ్య, రైతు విభాగం అధ్యక్షులు చెరుకూరి నాగేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షుటు మచ్చ కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు ఉగ మునీత, మండల నాయకులు కుందూరు విక్రం, వల్లపు కుమార్, సురేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ఊకల్ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద రవి, డీజే శ్రీనివాస్, యాకోబు రెడ్డి, సంతోష్, వెంకన్న, సాయిలు, రామ్మూర్తి పాల్గొన్నారు.

## సోనియాగాంధీకి కృతజ్ఞతలతో పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట, జూన్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి పూలు చల్లి, జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినా అనంతరం పట్టణంలో సోనియా గాంధీ పాటలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సాంబయ్య గౌడ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ ఓర్సు తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష యువత బలిదానాలను తట్టుకోలేక చలించిపోయిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర 12 మంది కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఇచ్చిన నివేదిక మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ 60 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో తెలంగాణ తెచ్చుకుంటే ప్రజల మనోభావాలను ఆసరా చేసుకొని



గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ఉద్యమకారులను నిరుద్యోగులను విద్యావంతులను యువతను నయవంచన చేసి లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి దోచుకున్న డబ్బుతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ దేశ స్థాయిలో ఎన్నికల ఖర్చులు పెడతా అనే దురాహంకారంతో ఉన్నాడే తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమి లేదు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయని ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వని ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని, తెలంగాణ ఆకాంక్ష అమరవీరుల త్యాగాల ఫలితం, కాలోజి నారాయణరావు, జయశంకర్ సార్ల ఆత్మశాంతి కావాలంటే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కన్న కలలు సాకారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, గంధం నరేందర్, మున్సిపాలటీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములకల సాంబయ్య వినోద, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నూనె పద్మ, ఆడెపు రమ, దేశి లోక్ష్మి, రజిత, మాదాసి రవి, మెరుగు సాంబయ్య, ఎడ్ల ప్రతాప్ రెడ్డి, మసూద్, అయూబ్, గాజుల రమేష్, రాజేశ్వరరావు, సారంగం, వంశీకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, చంద్రమౌళి, రవి, నవీన్, వెంకన్న, నగేష్, మురళీ, వెంకన్న, సాంబయ్య, నరసింహారెడ్డి, రాజేష్, రమేష్, కిరణ్ కుమార్, కుమారస్వామి, సంతోష్, మురళీ, శ్రీనివాస్, రతన్ కుమార్, మహేందర్, కొమురయ్య, భాస్కర్, ఉత్తమ్, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ స్వయం ప్రతిపత్తి హోదా

**నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త**

గతంలోనే నాక్ గుర్తింపు పొందిన నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల. గ్రామీణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ప్రతిపత్తి కలిగిన ఏకైక కళాశాలగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు. నాలుగు కోట్ల నిధులతో విద్యార్థులకు ఉమెన్ హాస్టల్ వసతి మంజూరు త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలతో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తున్న ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న కళాశాల డిపిడిసి చైర్మన్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ తోట రమేష్‌తో పాటు అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెలే పెద్ది సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా అటానమస్ స్వయం ప్రతిపత్తి హోదా లభించడం ఈ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించుటకు కావాల్సిన మౌళిక సదుపాయాలు పెంపొందించడం జరుగుతుంది. విద్యాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తున్న ఫలితంగా ప్రభుత్వ



డిగ్రీ కళాశాలకు మంచి గుర్తింపు రావడం శుభ సంతోషం అని అన్నారు. ఈ చక్కటి అవకావాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## ఐకేపి సెంటర్‌ను సందర్శించిన బిజెపి నాయకులు



**నెక్కొండ, జూన్ 2, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రుగొండ ఐకేపి వద్ద కొనుగోలు కేంద్రంలో గత 15 రోజుల నుండి ట్రాన్స్పోర్ట్ లేకపోవడంతో మూడు రోజుల కిందట కురిసిన భారీ వర్షంలో తడిసిన వరి ధానన్యంతో అనేక ఇబ్బందులు పడుతున్న చంద్రుగొండ ప్రాంత రైతులు తమను పట్టించుకునే నాధుడే లేదని సమాచారం ఇవ్వగా బిజెపి ప్రతినిధుల బృందం గటిక అజయ్‌కుమార్ నాయకత్వంలో చంద్రుగొండ ఐకేపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి కేవలం ఒక్క లారీ మాత్రమే వెళ్లిందని తమని ఏ అధికారి గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపిపి అజయ్‌కుమార్ రైతుల సమక్షంలో డిఎస్‌వో గౌరి శంకర్‌తో డిటిసిఎస్ వినోద్‌తో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించగా స్పందించిన అధికారులు వెంటనే సమన్వయం చేసుకొని ధాన్యాన్ని మండలంలోని అజ్మీరమంగ్యానాయక్‌తండా (గొట్లకొండ) రైసుమిల్లుకు చంద్రుగొండ ఐకూని కేంద్రంలోని ధాన్యాన్ని తీసుకువెళ్లే విధంగా ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పులి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను మండలంలోని లింగగిరి గ్రామంలో శుక్రవారం సన్మానించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన పే బ్యాక్‌టు విలేజ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్లు బర్ల ప్రవీణ్, మాదారపు కళ్యాణ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన నాంపెల్లి హర్షవర్ధన్ 9.7, మల్లం అశ్విత 9.7, కనుకుల అమూల్య 9.5, కనుకుల వైష్ణవి 9.5, నాంపెల్లి అర్చన 9.3, కైతోజు సన్ని 9.0, జంగిలి మనీలు 9.0 జీపీఏ సాధించారు. వీరందరిని ఒక వేదికంపై ఉంచి శాలువాలతో సన్మానించి షీల్డ్‌లు అందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన విద్యార్థులు ఇలాంటి ప్రతిభ చాటడం ఎంతో గ ర్వ కా ర ణ మ ం న్నా ర ు.



ప్రతిభావంతులైన విద్యార్థులను ఎప్పుడు ప్రోత్సహించాలన్నారు. ఇందుకు నిర్వాహకులను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూర్గు రాజశేఖర్, ఎంపిటిసి పరకాల లక్ష్మిరాజన్న, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదారపు శ్రీనివాస్, మెడబోయిన కుమారస్వామి, మంద యాకాంబ్రం, రాకం వేణు, సప్పిడి నరేష్, మల్లం సాగర్ తదితరులు ఉన్నారు.

# నర్సంపేట వార్త



## ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్న ఏసిపి సంపత్‌రావు

**నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త**



నర్సంపేట ఏసిపి సంపత్‌రావు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో పలు రంగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసపత్రాలను శుక్రవారం అందజేశారు. పోలీస్ శాఖలో ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిభను కనబర్చినందుకు గాను ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాష్ చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ ఎంపి, జడ్పి చైర్మన్ గండ్రజ్యోతి, డీసీపీ కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

**చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త**



నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో అన్నెబోయిన శ్రీను, శ్రేయ వివాహ రిసెప్షన్ వేడుకలకు అలాగే ఈర్యతండాలో గుగులోతు స్వప్న నర్సింహ వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మంద యాకయ్యగౌడ్, సిద్దెన రమేష్, తూటి పావని రమేష్, నర్సయ్యగౌడ్, పులుచేరు రాజేందర్, కనకమల్లు, రాజశేఖర్, వీరన్న నాయక్, జోరు వీరయ్య, హంస భద్రయ్య, చెవ్వ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపకల్పనే ధ్యేయంగా ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

**నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త**

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపకల్పన ద్యేయంగా ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్రా ప్లీనరీ సమావేశాలు ఈ నెల 4,5,6 తేదీలలో నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం అన్నారు. అ సందర్భంగా శుక్రవారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో ప్లీనరీ సమావేశాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ సమరశీల పోరాటాల గడ్డ, కష్ట జీవుల గుండె చప్పుడు, ప్రజా పోరాటాలు నిర్మించిన నర్సంపేటలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, దేశం రాష్ట్రం ఆర్థిక పరిస్థితులు అన్నింటినీ సమరసికంగా చర్చించి భవిష్యత్తు కార్య ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 4న నర్సంపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గాదగోని బాబు, పెద్ద సాంబయ్య, మలుగూరి ఐలయ్య, ఆకుల రాజేందర్, కొత్తకొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ

### అభివృద్ధే సిఎం కేసిఆర్ ఎజెండా
### ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ములుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అహర్నిశలు కృషిచేస్తూ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని ఆమె తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ములుగు జిల్లాను ఏర్పాటు చేసి. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

### వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బిజెపి
### రాష్ట్ర ఏర్పాటులో సుష్మ స్వరాజ్ కృషి
### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్



**వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం సమీపంలో జాతీయ జెండాను మండల అధ్యక్షులు జవహర్ లాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం సుష్మ స్వరాజ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆవాజ్ యోజన కింద పేదలకు ఇళ్లు కట్టిస్తుంటే తెలంగాణలో మాత్రం డబుల్ బెడ్రూం పేరుతో కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. మోదీ పాలనను ప్రజల్లోకి తీసుకుపోవడమే బిజెపి లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి పాలన వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ అప్పుల పాలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, అల్లె శోభన్, కన్నెబోయిన వీరెందర్, గూడెపు సంతోష్, కాసర్ల సురేష్, కారుపోతుల దేవేందర్, శ్రీనివాస్, జంబోజు బ్రహ్మాచారి, మామిడి కరుణాకర్ రెడ్డి, గువ్వ సాంబయ్య, మేకల రమేష్, తంగళ్లపలి శ్రీధర్, తక్కళ్లపల్లి సుమన్ రావు, అజ్మీర రూప్ సింగ్, మంద రమేషపాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకులో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని డిసిసిబి బ్యాంకులో బ్యాంకు మేనేజర్ కాసుల జయ ప్రకాశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకం ఎగురవేసి, ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వారికి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బొప్పిశెట్టి హరిత, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సరిత, స్రవంతి, రాజేశ్వరి, వెంకటేశ్, సీఈఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన తల్లీ సోనియా గాంధీ

### సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం
### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ
### తెలంగాణ రాష్ట్రం తెచ్చింది ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే
### ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధని అని, ఆమెకు ధన్యవాదాలు తెలుపుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో కేసిఆర్ 10 ఏండ్ల పాలనలో ఏ ఒక్క వ్యక్తికి న్యాయం జరుగలేదని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్క వ్యక్తి వలన రాలేదని 1200 వంది ప్రాణాలను త్యాగం చేస్తే వచ్చిందని ఆమె తెలిపారు. సోనియా గాంధీ ఉక్కు సంకల్పంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. కేసిఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగడం లేదని, తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ. 25 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రైవేటు సంస్థల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఆమె తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలోనే లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు రూ. 4 వేలు భృతి యువతకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, జిల్లా నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, చింతనిప్పుల బిక్షపతి, కొండం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు దినోత్సవం విజయవంతానికి అధికారుల కృషి



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ములుగు మండల కేంద్రంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వ్యవసాయాధికారి సంతోష్ రైతు దినోత్సవాని న విజయవంతం చేసేందు శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. రైతుల ఆరోగ్య పరీక్షల కోసం మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. రైతులకు భోజన వసతి, త్రాగునీటి ఏర్పాటు, టెంట్, కుర్చీల ఏర్పాటు పై చర్యలు తీసుకున్నారు. అలాగే రైతు వేదికను సీరీస్ బల్బులతో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతు దినోత్సవం లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శి సిరంగి మహేందర్ చూడాలని ఆయన కోరారు. కాగా మల్లంపల్లిలో ఏడి శ్రీపాల్, డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్‌లు గ్రామానికి వెళ్లి ఏరా ్పట్లను పర్యవేక్షించారు. కాగా మండలంలోని పలు గ్రామాలలో అధికారులు పర్యటించి రైతు వేదికల వద్ద ఏర్పాట్ల విషయంపై స్థానిక సర్పంచులు, ఏఈఓలు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లతో మాట్లాడారు.

## రైతు దినోత్సవం విజయవంతం చేయాలి

### తహసీల్దార్ మంజులు, స్పెషలాఫీసర్ శ్రీపతి



**వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయా లని వెంకటాపూర్ మండల తహసీల్దార్ మంజుల, స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమతలు మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం పర్య టించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీదేవిపేట, నల్లగుంట, పాలంపేట, నర్సాపూర్ తదితర గ్రామాల్లో తిరిగి సర్పంచులు, ఏఈఓలు, వ్యవసాయాధికారి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లతో మాట్లాడి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. లక్ష్మీదేవిపేటలో సర్పంచ్ గట్టు కుమారస్వామి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ వీరగాని సాంబయ్య, ఏఈఓ సుశ్మిత, వార్డు సభ్యులు వెంగల సురేందర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్‌లు ఉన్నారు.

## బాలాజీ నర్సింగ్ హోంను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** మల్లంపల్లి గ్రామంలోని బాలాజీ నర్సింగ్ హోంలో పిండం లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయనే సమాచారంతో మరోసారి డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య శుక్రవారం ఆసుపత్రికి ఆకస్మికంగా వెళ్లి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న ఇద్దరు సిబ్బందిని ఆరా తీయగా బుధవారం రోజున డాక్టర్ ను హన్మకొండ పోలీసులు తీసుకెళ్లారని తెలిపారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియోటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, మెడికల్ షాపులు పరిశీలించారు. గర్భస్థ లింగ నిరా ్ధరణ పరీక్షలు చేస్తే చట్టపరంగా శిక్షించబడతారని అన్నారు. ఆయన వెంట డాక్టర్ పవన్, సిబ్బంది దుర్గారావు, సంపత్, సంపత్ రావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్సీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కూరాకుల బాలకృష్ణ, మండల అధ్యక్షులు అజ్మీర దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య హాజరుకాగా ములుగు జిల్లా అధ్యక్షులు పాల్తీయా రాజశేఖర్ నాయక్ జెండా ఆవిష్కరణ చేవారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ భోగాలు అనుభవించే కొంతమంది చేతిలోకి పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి సాదు రాకేశ్, ఉపాధ్యక్షులు రతన్ సింగ్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బోడ హట్యానాయక్, మంగపేట మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి, గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి హట్యానాయక్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు బిజెపి ఆర్థిక సహాయం



**వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** మండలంలోని అడవిరంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్ల పల్లెకు చెందిన మడికొండ రమేస్ పెంకుటిల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు గువ్వ సాంబయ్య, నాయకులు తంగళ్లపల్లి శ్రీధర్, భూక్య సమ్మయ్య, కళ్లెం సమ్మయ్య, ఎర్రయ్య, కొమురయ్య, ఖమ్మం రాజు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో, మరియు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**జాయతీ జెండాను ఆవిష్కరించిన పీఓ :**
స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీవో అంకిత్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 17వ తేదీన మేడారంలో నిర్వహించే తెలంగాణ ప్రగతి దినోత్సవంలో గిరిజనులు పొందిన లబ్ది గురించి లబ్ది దారులతోనే వివరించడం జరుగుతుందని తెలిపారు. మరియు గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను చర్చించడం, గిరిజనుల విద్య, ఉద్యోగాలకై ఐటీడీఏ చేపట్టిన కార్యక్రమాలను మరియు తండాలకు, గూడెంలకు, గ్రామ పంచాయతీ భవనాల మంజూరు విషయాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధిపై వివరించడం జరుగుతుందని తెలిపారు. తెలంంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా గిరిజన పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలపై ప్రతి పాఠశాలకు రూ 10 వేల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో మరియు జూరియర్, డిగ్రీ కళాశాలలకు రూ. 15 వేలు చొప్పున కార్యక్రమాలు నిర్వహించేందుకు మంజూరు చేయడం జరిగిందని పీవో తెలిపారు. గిరిజన పాఠశాలలు మంజూరు చేయడం కోసం కమిషనర్ గిరిజన సంక్షేమశాఖ తెలంగాణ రాష్ట్రం నుంచి రూ. 10 లక్షలు చెక్కును మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డిడి పోచం, ఏఓ దామోదర్‌స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, పీహెచ్ఓ రమ, భారతి, సంతోష్, భూక్యా లాల్ నాయక్, మేనేజర్ శ్రీనివాస్, రవీంధర్, వాగ్య, సుగుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మున్సిపాలిటిలో రాష్ట్ర ఆవిర్భవ ఉత్సవాలు



**మహబూబాబాద్, జూన్2, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటి కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేకమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని వారి త్యాగాలను వృదా కానివమని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మున్సిపాలిటి రంగంలో అనేక అభివృద్ధి జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలను 22వ తేదీ వరకు పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతాష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ,స్వీట్లు పంచి సంబురాలను ప్రారంభించి,ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు.అనంతరం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణాలర్పించిన త్యాగదనుల స్పూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.నేటి నుండి వరుసగా 21 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో షెడ్యూల్ వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గుంటి రజిని కిషన్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మోతె కళావతి, పలు రాజకీయ, పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు.

### ఖానాపురంలో...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖానాపురం మండల కేంద్రంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్ఐ తిరుపతి, సొసైటి ఆవరణంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ప్రకాష్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో సుభాషాణి, రైతు వేదిక వద్ద ఏవో బోగ శ్రీనివాస్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.

### నల్లబెల్లిలో....

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దూలం మంజుల, పోలీస్టేషన్‌లెస్ ఎస్ఐ ఎన్.నగేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణంలో అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి చక్రపాణి, స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానబోయిన రాజారాం త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి అనంతరం మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. బస్టాండు కూడలిలో గల భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిద సంఘాల నాయకులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించి అంజలి ఘటించారు. వీటితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. బిఆర్ఎస్ పార్టీ పార్టీ, కాంగ్రెస్‌పార్టీ, భారతీయ జనతా పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీ మండల అధ్యక్షులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేయడంతో పాటు ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారులను కీర్తించి జై తెలంగాణ నినాదాం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో తెలంగాణా ఇచ్చిన దేవత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అండ్ టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలపై సాధించుకున్న తెలంగాణలో ప్రతి వర్గానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వివిధ గ్రామాల అధ్యక్షులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాదావత్ విజేందర్ తహసీల్దార్ బన్సీలాల్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ తోట మమేందర్, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సరోజ, రైతు వేదికలో ఏవో సూర్యనారాయణ, పార్టీ కార్యాలయాల్లో కంది కృష్ణారెడ్డి, భూక్య గోపాల్‌నాయక్, చెన్నారావుపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ కుండె మల్లయ్య, సహకార సంఘంలో వైస్ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్‌లో సొసైటి చైర్మన్ మురహరి రవిలు జాతీయ జెండాలు ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాలు రెప రెపలాడాయి.

### దుగ్గొండిలో....

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, పోలీస్టేషన్‌లో సీఐ సూర్యప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో దయాకర్, స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, ఎంఆర్సీ భవనంలో ఎంఇవో చదువుల సత్యనారాయణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జెండాలను ఎగురవేశారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్, డీటీ తబసూల్‌హుస్సేన్, ఆర్ఐ రాంబాబు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంపిటిసిలు సుమన్, జగన్నాథం, కొల్లూరు విజయ మోహన్‌రావు, సూపరిండెట్ రవికుమార్, డాక్టర్ రామ్మోహన్, డా.కిరణ్‌రాజ్, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, సర్పంచ్‌లు ఇట్టబోయిన స్వామి, మోడెం విద్యాసాగర్, శంకేషి శోభ కమలాకర్, పెండ్యాల మమత రాజు, మొగ్గం మహేందర్, జంగ రాజిరెడ్డి, గుడిపెల్లి ధర్మారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కూస రమేష్, ప్రభాకర్, లలిత, బాబు, రాజయ్య, ఓంకార్, సుధాకర్, రజినీకర్, రంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆత్మబలిదానాల వల్లనే తెలంగాణ



**మహబూబాబాద్, జూన్2, ప్రభాతవార్త**
అనేక వేల మంది విద్యార్థుల ఆత్మబలిదానాల వల్లనే తెలంగాణ రాష్టం సిద్దించిందని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం డిసిసి అధ్యక్షులు భరత్‌చంద్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1200మంది విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని ఆలోచించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేస్తానని చెప్పి మోసం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక నిజాం పరిపాలన కొనసాగిస్తున్నాడని దుయ్యబట్టారు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసికూడా తెలంగాణ ప్రజల మీద అభిమానంతో తెలంగాణను ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. లక్ష రుణమాఫి జరుగలేదని, రైతులకు 26లక్షల మెట్రిక్ టన్నుల ఉచిత ఎరువుల పంపిణీ జరుగలేదు, పోడుభూమి రైతులకు పట్టాలు ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులతో ఉక్కుపాదం మోపుతున్నాడని విమర్శించారు. నిరుద్యోగబృతిని అమలు చేయలేదు. రైతులకు 24గంటల కరెంట్ ఇస్తానని మోసం చేశారన్నారు. విత్తనాలపై రైతులకు సబ్సిడి ఇవ్వకుండా మొండిచేయి చూపించారన్నారు. వ్యవసాయ పనిముట్లపై రైతులకు సబ్సిడి ఎత్తేశారన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి ఉద్యోగ నోటిఫికేషన్‌లు వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వచ్చే మన ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, వార్డు కౌన్సిలర్‌లు పోతురాజు, కోడి శ్రీను, భూక్య సునిత, రవి, తాళ్లపల్లి జగన్, భూక్య శ్రీను, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, సీనియర్ నాయకులు చుక్కల ఉదయ్‌చందర్, సత్యమనోరమ, మహిళ జిల్లా జనరల్ సెక్రటరి విజయలక్ష్మి, ప్రసాద్‌నాయక్, సల్వాది దిలీప్, గంధసిరి శ్రావణ్, దూపటి వినయ్, బీరయ్య, భాస్కర్, గార్లపాటి సాయితేజ, బెల్లంకొండ శ్రీనివాస్, లింగస్వామి, సుదర్శన్, చారి, సుదర్శన్, పాపయ్య, సురేష్, రాంచందర్, ఇంద్రారెడ్డి, చాంద్‌పాషా, వెంకటచారి, సురేష్, శ్రీను, రవీందర్, సక్రాం, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం

### ఏం ఎలగ బెట్టారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు
### అప్పుల తెలంగాణ తోపాటు రాష్ట్రాన్ని రోడ్డుకీడ్చారు
### వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త జూన్ 2:**

వరంగల్ తూర్పు నగర ప్రజలకు అందుబాటులో ఉండడానికి వరంగల్ తూర్పు కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుబ సతీష్ బాబు అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిజెపి తూర్పు కార్యాలయాన్ని బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ తూర్పులో బిజెపి కార్యర్తలకు ప్రతి నాయకుడు అందుబాటులో ఉండడానికి ఈ కార్యాలయం ప్రతిరోజు తెరిచి ఉంచబడుతుందని, వివిధ కాలనీలా సమస్యలను ప్రజలు పార్టీ ఆఫీసు దృష్టికి తీసుకురావాలని వచ్చి వారి యొక్క సమస్కలను వివరిస్తే సమన్వయంతో సంయుక్తంగా పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. నగరంలోని నాళాలు ఉప్పొంగి వరద నీరు ఇళ్లల్లకు చేరుతుందని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే అధికారుల పై ఒత్తిడి తీసుకొచ్చి పరిష్కరించటనికి పోరాడుతున్నామని తద్వాదా పనులు చేపించే బాధ్యత కార్యాలయం నుండి రూపొందించ బదుతుందని అన్నారు. బిఆరెస్ ప్రభుత్వం వరంగల్ ఎమ్మెల్యే అవినీతి ఆయన చేస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించడానికి ప్రజలతో శిక్షింప చేసే విధంగా ప్రజలు భారతీయ జనతా పార్టీనీ ఆదరించే విధంగా బిజెపి ఇకనుండి ప్రయత్నం కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యాలమం నీ వినియోగించుకోవాలని కావలసిన సమాచారున్ని ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. లేటెస్ట్ అప్డేట్స్ ఎప్పటికప్పుడు ఈ పార్టీ కార్యాలయం నుండి అందుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాకం హరి శంకర్, బైరె శ్యామ్ సుందర్, కనుకుంట్ల రంజిత్, ఆడెపు వెంకటేష్, ఎర్రబిల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, మాదాసు రాజు, కందిమల్ల మహేష్, ముంద్రాతి వెంకటేశ్వర్, డాక్టర్ సుజూత, సరస్వతి, మాచర్ల దీన్ దయాల్, కోట సతీష్, చింతం రాజు, వివిధ డివిజన్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నగర ప్రజల భరోసా కోసమే బస్తీ నిద్ర

### పుట్టెడు కష్టాల్లో వరంగల్ తూర్పు కాలనీ వాసులు
### కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్న డివిజన్ ప్రజలు
### వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త జూన్ 2:**

వరంగల్ తూర్పు బస్తీ వాసులు సమస్యల భరోసా కోసమే బస్తీ నిద్ర చేపడుతున్నామని వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో చేపడుతున్న ఐదవ రోజు బస్తీ నిద్రలో భాగంగా గురువారం 32వ డివిజన్ బిఆర్ నగర్ లో డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, నాయకులు పనికల శ్రీనివాస్, గోనెల లత ఆధ్వర్యంలో చేపట్టారు. డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాల పరిష్కారం కొరకు చేపడుతున్న ఈ యొక్క బస్తీ నిద్ర కరిక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, నాయకులు చిలువేరు రాజేందర్, గిర్ని బోయిన మహేందర్, గట్ల నిఖిల్, బండారి సుధాకర్, వంశీ, సునీత, విరమ్మ, వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, జడల విజయ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిజీవో ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### ఉమ్మడి వరంగల్ కోఆర్డినేటర్ ఎన్నమనేని జిగన్ మోహన్ రావు



**వరంగల్ ప్రభాతవార్త జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హనుమకొండ ఐ.డి.ఓ.సి ప్రాంగణంలోని టీ.జీ.ఓ.భవన్ పై ఉమ్మడి వరంగల్ కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గెజిటెడ్ అధికారులు కార్యవర్గ సభ్యులుతో సమావేశమై తెలంగాణ సాధించిన ప్రగతి గురించి చర్చింతుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్టాడుతూ గత తోమ్మిది సంవత్సరాలలో చాలామంది అధికిరులకు ప్రమోషన్లు, అత్యవసర శాఖలలో పదోన్నతులతో పాటు ఆర్గనైజేషన్ కావడం వల్ల ప్రజలకు అతి చేరువగా ప్రభుత్వ పనులు చేరవేయడంలో విజయం సాధించిందని, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా ఇంటింటిరి రావడం హర్షనీయమని, చాలా సంక్షేమ పథకాలకు నాంది పలికన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి పురుషోత్తం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణు, ఉమెన్ ఎంప్లాయిస్ అధ్యక్షులు నీరజ, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, అన్వర్ హుస్సేన్, సురేఫ్ కుమార్, చంద్రశేఖర్, రాజేష్ కుమార్, రవీంద్ర, కృష్ణవేణి, విజయం భాస్కర్ రెడ్డి, ఆస్నాల శ్రీనివాస్, శంకరయ్య, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

### బంగారు తెలంగాణలో ప్రజలకు మిగిలింది అప్పులే
### దశాబ్ది ఉత్సవాలు ఎవరికోసమో ప్రజలే ఆలోచించాలి
### తెలంగాణ టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్

**వరంగల్ ప్రభాతవార్త జూన్ 2:**

బంగారు తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ఎవరికోసమో తెలంగాణ ప్రజలు కవులు కలకారులు ఉద్యమ కారులు మేధావులు ఆలోచించాలని తెలంగాణ టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజక వర్గం టీడీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చిలువేరు రవిందర్ ముఖ్య అతిధిగా పాల్గొని వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించి గౌరవించారు. అనంగరం అయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సంవాలు ఏం సాధించారని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని రాష్ట్రంలో అప్పుల్లో కూరుకు పోయిందని అన్నారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలకు తెగించి పొరాడిన తెలంగాణ అమరవేరులు ను పట్టించుకోని ప్రభుత్వం నిర్వహిస్లున్న ఉత్సవాలు ప్రజలను తప్పుదారి పట్టించడానికే నని బంగారు తెలంగాలో బాగుపడింది కేవలం కెసిఆర్ కుటుంబమేనని ఆరోపించారు. ఓ వైపు నిరుద్యోగం. మరోవైపు పేదరికం తో రాష్ట్ర ప్రజలు అల్లాడుతుంటే సంబరాలు గడ్డం యుగంధర్, గోరంటల శరత్, చిమ్మని గోపి, ఆడెపు జగన్, వంటల మల్లమ్మ, బజ్జూరీ వీరేశం, సింగారపు మురళి రాగూర్ గణేఫ్ సింగ్, కంద్రాతి రాజు, తౌటం సంపత్ కుమార్, గుర్రపు నర్సయ్యే తదితరులు పాల్గొన్నారు.



# 42వ డివిజన్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**మామునూర్ ప్రభాతవార్త జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ రంగశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉర్సు సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్న త పాఠశాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరితోపాటు 42వ డివిజన్లోని ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిచజేశారు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ఉద్యమం మరువలేనిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులతో పాటు అన్నా వర్గాల ప్రజలు కూడా భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. ఈ వేడుకలలో రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉర్సు సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఘశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలిని ల తోపాటు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**ఖిలావరంగల్, జూన్2, ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజి ఎమ్మెల్యే, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల త్యాగాల పునాదుల మీద నిర్మితమైన రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో బంధీ అయిందని, రాష్ట్రం ఏర్పడడానికి కారణమైన ఉద్యమకారులను మరచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని ఈ ప్రభుత్వం అందలమెక్కించి నిజమైన ఉద్యమకారులను అవమానించారని విమర్శించారు. నీళ్ల, నియామకాలు, నిధులు పేరిట గద్దెనెక్కి ప్రజలను మోసిం చేశారన్నారు. ఉద్యమకారులకైనా, నిరుద్యోగులకైనా, సామాన్య, పేద ప్రజలకు సమన్యాయం జరుగాలంటే అది భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమన్నారు. రాబోయె ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం అని, జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని మోడి తొమ్మిదేళ్ల విజయవంతమైన పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఎడ్ల అశోక్‌రెడ్డి, హరిశంకర్, రాజేశ్వర్‌రావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సతీష్, రవికుమార్, వెంకటరమణ, ప్రభాకర్, శ్రీనివాస్, రాంబాబు, క్రాంతికుమార్, వెంకట్‌గౌడ్, కందిమల్ల మహేష్, అశ్విని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయన జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమరపణ చేశారు. శుక్రవారం జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు దశాబ్దాల పోరాట ఫలితాన్ని సీఎం కేసీఆర్ సాకారం చేశారని అన్నారు. రాష్ట్రం అవతరించి తొమ్మిదేళ్ల పూర్తి చేసుకుని పదిసంవత్సరాలలోకి అడుగుపెడుతున్న క్రమంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా కేసీఆర్ ఆదేశాల మేరకు 21రోజు పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా మండలపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ గుజ్జరి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కూనూరు గ్రామానికి చెందిన రైతు కొండేటి బాబును మార్కెట్ పాలకవర్గం



సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, డైరెక్టర్లు, వ్యాపారస్తులు, మార్కెట్ సిబ్బంది, దడ్వాయిలు, హమాలీలు పాల్గొన్నారు. ఘన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, వార్డుసభ్యులు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. శివునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీవో సుధీర్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బూర్ల లత శంకర్, గుర్రం రాజు, ఏకైక వార్డుసభ్యులు బూర్ల విష్ణు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు ఎండి.దస్తగిరి, సిబ్బంది లాజర్, వినయ్, బాబురావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చింత ఎల్లయ్య, చాట్ల యాకయ్య, తోట అంజయ్య, వక్కల లక్ష్మీ, ఉమ్లానాయక్, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, సీఈవో, ముగ్దుం పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డీటీలు విజయ్‌కుమార్, రాజేష్, ఆర్ఐలు, అర్జున్, రవీందర్, ఆర్ఏలు జయరాజ్, శ్రీనివాస్, రాము, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఏడీఈ సత్యనారాయణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు పులిచంద్ర మోహన్, శివకుమార్, లైన్‌మెన్ వాసంశెట్టి శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ కార్యాలయంలో ఏవో చంద్రన్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కె.మహేందర్, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మార్క శ్రీనివాస్, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్ పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**చిల్పూర్, జూన్ 2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల ప్రభుత్వ అధి కారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియచేసే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని అధికారులుసూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో విమల, ఎస్ఐ వినయ్‌కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఈవోపీఆర్డీ మధుసూదన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్, సర్పంచ్ రాజ్‌కుమార్, ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, నేరెళ్ల అమర్నాథ్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**జనగామ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఏఐసీసీ, టీపీసీసీ పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేకమంది అమరుల త్యాగాలను చూసి చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని అన్నారు. అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ నేడు ఒక కుటుంబం చేతుల్లో బంధీ అయిపోయిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలు నేటికి నెరవేరలేదని తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు ఉడుత రవి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సీనియర్ నాయకులు వడ్లకొండ పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, ఎన్ఎస్‌యుఐ మాజీ జిల్లా అధ్యక్షులు జక్కుల



వేణుమాధవ్, ఓబీసీ సెల్ రాష్ట్రనాయకులు చింతకింది మల్లేశ్, యూత్‌కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి.మజీద్, పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేశ్, పట్టణ ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవిందరెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్‌నాయకులు రంగురవి, పూల సుధాకరన, రాజు, మహేష్, శ్రీను, సమ్మయ్య, ఫయాజ్, సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లింగాలఘణపురం, జూన్ 2 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ మనోహర్,ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లానాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్, కళ్లెం మాజీ ఎంపీటీసీ రమేష్, బిట్ల నాగభూషణం, మాజీ సర్పంచ్ కేమిడి సాయిమల్లయ్య, నీలం మోహన్, వంగ ఉప్పలయ్య, ఓబీసీ సెల్ సభ్యులు బెజ్జం ఆంజనేయులు, జోగురాజు, బిట్ల ఉప్పలయ్య, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, కళ్లెం గ్రామశాఖ అధ్యక్షులు నగేష్, యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి అనంతరం రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పన్నెండువందల మంది అమరుల త్యాగాలను చూసి చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని అన్నారు. అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ నేడు ఒక కుటుంబం చేతుల్లో బంధీ అయిపోయిందని అన్నారు.ప్రజల ఆకాంక్షలు నేటికి నెరవేరలేదని తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాగభూషణం, పుల్లయ్య, హేమలత, శ్రీను, ఎంపీటీసీ మానస, భాస్కర్, నాయకులు జలగం కుమార్, శ్రీనివాస్, పెంటయ్య, కడుదూరు ప్రభాకర్, కత్తుల రాజు, అనుబంధ సంఘాల అధ్యక్షులు హరీష్, ఐలేష్, గాదెపాక భాస్కర్, నాయకులు మహేందర్‌రెడ్డి, నీరటి చంద్రయ్య, ఎల్లయ్య, బైరు భార్గవ్, నారగోని ఎల్లయ్య, భిక్షపతి, సోమయ్య, సంపత్, సుధాకరన, మహేందర్, హరిలాల్, కమ్మగాని శ్రావణ్, రవికుమార్, అశోక్, సురేష్, శ్రీను, రవి, దేవేందర్ పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 2 ప్రభాతవార్త :**
రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని తాటికొండ గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న కోట బురుజుపై జాతీయ జెండాను శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్య ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. సాధించిన రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు 21రోజుల పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా తాటికొండ గ్రామానికి సంబంధించిన నాడు నేడుకు సంబంధించిన ప్రగతి నివేదికను ఎమ్మెల్యే చదివి వినిపించారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, చిట్ల జయశ్రీ, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఉపసర్పంచ్ మారపాక రాములు పాల్గొన్నారు.

## ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**



మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ చాగర్ల రఘుపతి, జనగామ రూరల్ సీఐ కార్యాలయం వద్ద జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అన్వర్, పీహెచ్‌సీలో డాక్టర్ కమలహాసన్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరగాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు కోళ్లరవి, ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం అజయ్, ఎంపీపీ బానోతు రంగమ్మ, బిక్కునాయక్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, కాంగ్రెస్‌పార్టీ మండలప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, జిల్లా నాయకులు మేకల నరేందర్, మహేందర్‌రెడ్డి, బోనాసి క్రాంతి, గుగులోతు కొంరెల్లి, పెర్నె ఉషరవి పాల్గొన్నారు.

# మారుమూల గ్రామంలో త్రుటిలో తప్పిన అగ్ని ప్రమాదం

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మండలంలోని మారుమూల అటవి గ్రామం అయిన కొత్తూరు మొట్లగూడెంలో గ్రామస్తుల అప్రమత్తతో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం తృటిలో తప్పింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన సమీపాన ఉన్న పంట పొలంలో ఎరగడి మంటలు అంటుకున్నాయి. మధ్యాహ్నం సుమారు 2:30-3:00 గంటల సమయంలో వీచిన బలమైన గాలులకు భారీగా మంటలు ఎగిసిపడి జనావాసాలకు సమీపంలోని తాటి చెట్టు, పొదలకు మంటలు అంటుకున్నాయి. దీంతో భారీగా అగ్ని కీలలు ఎగిసి పడటంతో గ్రామంలోని బంగారు నాగేష్, పొందెం సురేష్ అనే ఇద్దరి ఇళ్ళపై నిప్పు రవ్వలు



పడి మంటలు లేచాయి. గ్రామస్తులు అందరు అప్రమత్తమై ఇళ్లలోని బిందెలతో నీటిని చల్లి ఇంటిపై మంటలను అదుపు చేసి గడ్డిని తొలిగించారు. మంటలు ఇతర ప్రాంతాలు, ఇళ్లకు వ్యాపించకుండా గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్‌తో మంటలను అర్పివేశారు. భారీగా మంటలు ఎగిసి పడిన ప్రాంతానికి సమీపంలో కల్లంలో ధాన్యం బస్తాలు ఉండటంతోపాటు ఇళ్ళపైకి మంటలు ఎక్కడ వ్యాపిస్తాయోనని గ్రామస్తులు సుమారు రెండు గంటల పాటు తీవ్ర భయాందోళనకు గురయ్యాయి. గ్రామస్తులందరూ సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఇళ్లలో ఉన్న నీటిని బిందెలు, బికెట్లతో తీసుకుచ్చి మంటలను ఆర్పి వేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ కుమార స్వామి ఫైరింజనుకు ప్రమాద సమాచారం అందించి సంఘటనా స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. అప్పటికే మంటలు అదుపులోకి రాగా కొద్ది సమయం తరువాత ఫైరింజన్ సిబ్బంది చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పి వేశారు.

# కన్నాయిగూడెం తహసిల్దారుగా పదవి బాధ్యతలు



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని కన్నాయిగూడెం తహసిల్దార్‌గా మహమ్మద్ సలీం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ సలీం మాట్లాడుతూ.. తన కన్నాయిగూడెం మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని మండల ప్రజలు రెవెన్యూ కార్యాలయం అవసరాలపై కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. కన్నాయిగూడెం తహసిల్దార్‌గా పనిచేసిన తహసిల్దార్ బైరి వీరస్వామి బదిలీపై ఏటూరునాగారం తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జఫర్‌గడ్, జూన్ 2 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీపీ రడపాక సుదర్శన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శంకర్‌నాయక్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో దీప్తి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈసందర్భంగా ఎంపీపీ రడపాక సుదర్శన్, భారత రాజ్యాంగ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాల్‌సింగ్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ విశ్వేశ్వర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సంతోష్‌రెడ్డి, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామపంచాయతీలో జెండా ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

**వెంకటపూర్(రామప్ప) ప్రభాతవార్త:**
మండలంలోని పాలంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ డోలి రజిత జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. దశాబ్ది ఉత్సవాలను గ్రామ ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు. పాలంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీరేఖ, వార్డు సభ్యులు కొమ్ముల ప్రశాంత్, చింతం ప్రకాష్, ముష్కే స్వామి, కరోబర్ రవి, శ్రీధర్ కవిత, లక్ష్మీ విక్రమ్ సరోజన, అంగన్వాడీ టీచర్ల పద్మ, సంధ్యా రాణి, ఆశ వర్కర్స్ సరితా, స్కూల్ టీచర్స్ వెటర్నరీ వేణు, అగ్రికల్చర్ ఎఈఓ కావ్య, శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారన మహమ్మద్ సలీం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జనగం సమ్మక్క అలాగే స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అప్సర్ ఆధ్వర్యంలో, పలు ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఎంపీటీసీ అలం నరసక్క, డిప్యూటీ తహసిల్దార్ రామ్‌సింగ్, ఎంపీడీఓ పనిచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, ధనలక్ష్మి, వెంకట్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాడ్వాయి ప్రభాతవార్త:**
తాడ్వాయి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తాడ్వాయి మండల అధ్యాక్షులు దండుగల మల్లయ్య జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య, ఉపసర్పంచ్ అలేటి ఇంద్రసేన రెడ్డి, మాజీ మండల అధ్యాక్షులు బండారి చంద్రయ్య, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మహిళా అధ్యక్షురాలు సోమా నాగమ్మ, పోగు నగేష్, మండల కో ఆప్షన్ మెంబర్ దిల్వర్‌ఖాన్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, కైతి లింగాచారి, పిన్నింటి యాదిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చల్ల రజినీకర్‌రెడ్డి, మాజీ ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు శ్రీరాములు, తాటి రాంచందర్, సల్లూరి లక్ష్మయ్య, కొర్నిబెల్లి శేషగిరి, బందెలా తిరుపతి, ఇర్ప సారంగాపని, పురుషోత్తం, సాంబయ్య, అగుదారి గంగారాజు, కొత్తూరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త



## మండలంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లింగాలఘణపురం, జూన్ 2 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, పాక్స్ కార్యాలయం, మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ తల్లికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జీపీ కార్యాలయం వద్ద జెండాఆవిష్కరణ



**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**
రఘునాథపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద శుక్రవారం జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ స్థానిక జడ్పీటీసీ బొల్లం మణికంఠ ముఖ్య అతిథిగా హాజరుకాగా స్వాగతం పలికారు. అనంతరం కమ్యునిటిహాల్ వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ నిర్మల, ఉపసర్పంచ్ యాద రాములు, పంచాయతీ కార్యదర్శి ముసిపట్ల భాస్కర్, వార్డుసభ్యులు, గ్రామప్రజలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకపూజలు

**చిల్పూర్, జూన్ 2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దేవాలయాన్ని విద్యుత్ దీపాలంకరణ ఆలయ మండపంలో పుష్పాలంకరణ స్వామివారికి పంచామృతాభిషేకములు, గజమాలలతో పుష్పాలంకరణ, మంత్రపుష్పము నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అమరవీరుల కల సాకారమైన వేళ..

**-ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి**

టేకుమట్ల, జూన్ 2, (ప్రభాతవార్త)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఓర్చి అమరులైన వారి కళ సాకారమైన వేల నేటి ఆవిర్భావ దినోత్సవం అని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండలకేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.రామారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చల్ల రాజు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చట్ల రవి గౌడ్, ఆయా గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ..గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం గురించి మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకుల అనేక పోరాటల ఫలితమే నేటి దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గడచిన తొమ్మిది వసంతాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అనేక రంగాలలో తీర్చిదిద్ద దేశానికి ఆదర్శంగా మార్చారని, అనేక రూపాలలో నూతన ప్రదర్శనలు చేస్తూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల నిధులు, నియామకాలు అనే నినాదానికి నేటి తెలంగాణ అభివృద్ధి నిదర్శనమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక వలసలు తగ్గాయని, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా తగ్గిపోయాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తూ తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంటన చంద్రశేఖర రావుకు దక్కిందని, భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక బృహత్తరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వై.రామారావు, ఎస్ఐ చల్ల రాజు, ఎంపిడిఓ వసన అనిత, ఎంపిఓ సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలపై సమావేశం

నడికూడ,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నడికూడ మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిదులు శుక్రవారం జెండా ఆవిష్కరణ అనంతరం మండలంలో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలపై నడికూడ రైతువేదికలో సమావేశమయ్యారు.ఎం.పి.పి మచ్చ అనసూర్య, ఎమ్మార్వో మహేందర్,ఎం.పి.డి.వో రాజేంద్రప్రసాద్,ఎం.పి.వో అఫ్జల్, ఆర్.ఐ హేమానాయక్,నడికూడ క్లస్టర్ ఏ.ఈ.వో మరియు నాయకులు సమావేశమై శనివారం జరిగే కార్యక్రమాలపై మాట్లాడుకోవడం జరిగింది. మండలంలోని నడికూడ,రాయపర్తి,కంఠాత్మకూర్,వరికోల్ గ్రామాలలోని రైతువేదికలలో ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాల నుండి రైతులు ఎడ్ల బండ్లను అలంకరించుకొని రైతువేదిక వరకు ర్యాలితో రావడం జరుగుతుంది.ఉదయం నుండి మద్యాహ్నం వరకు రైతులకు వ్యవసాయ అధికారులతో,వ్యవసాయ టెక్నిషియన్‌లతో సమావేశం ఉంటుంది.ఈ సమావేశంలో రైతులకు పంట ఉత్పత్తులపై,పంటలు దిగుబడులపై,లాభసాటిగా రైతులు ఎలాంటి విత్తనాలు వేయాలి,ఎలాంటి పంటలు పండించాలనే తదితర విషయాలపై రైతులకు తెలియజేయడం జరుగుతుంది.సమావేశం అనంతరం దాదాపు వెయ్యి మంది రైతులకు ప్రతి క్లస్టర్‌లో బోజనాలు ఏర్పాటు చేయనున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్రవతరణ దినోత్సవం

నడికూడ,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా నడికూడ మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి.మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఇందులో ఆర్ఐ,డిటి,వీఆర్ఎలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మచ్చ అనసూర్య జెండా ఆవిష్కరించారు.ఎంపిడివో రాజేంద్రప్రసాద్,ఎంపివో అఫ్జల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.అలాగే మండలంలోని గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో,రైతు వేదికలలో,పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు పలు రాజకీయ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరణ చేసి వేడుకలు జరుపుకున్నారు. నడికూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఊర రవిందర్‌రావు జెండా ఆవిష్కరణ చేశారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,గ్రామ కమిటి అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్,నారగాని అయిలయ్య,సంగని వేణు,యూత్ నాయకుడు దుర్శెట్టి వెంకటేష్,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవతరణ దినోత్సవం

భూపాలపల్లి, జూన్02, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జండాను ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పతాకంను ఆవిష్కరించగా రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డిలతో కలిసి తెలంగాణ అమరవీరులకు అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

## ఉత్తమ సేవలందించిన బల్దియా అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు బల్దియాకు చెందిన అధికారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా పరిధిలోని అజంజాహి మైదానంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానాబాషా చేతుల మీదుగా ఆరోగ్యాధికారి ఎం.రాజేష్, ఉద్యానవన అధికారి టి.శ్రీనివాసరావు, టిపివో కోదారి సుష్మ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జె.సంపత్‌రెడ్డి, బోయిన సుమలత, ఎంఏఈ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, ఆర్అండ్‌బి చైర్మన్ మెట్టు శ్రీనివాస్, డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్, మసూద్, జడ్పి చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, ఉన్నతాధికారులు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్**

**- పాల్గొన్న కమీషనర్, కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు**



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ వేడుకల్లో బల్దియాలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు మేయర్ నివాళ్లు అర్పిస్తూ ఆనాటి ఉద్యమ కారులకు ప్రముఖులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నాటి ఉద్యమనేత పోరాట యోధుడు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు కలలు గన్న తెలంగాణను సాధించడం జరిగిందని సాధించిన తెలంగాణను సహకారం చేస్తూ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తు సాగు, త్రాగు నీటి రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపి ముందుకు సాగుతున్నదని. నాటి తెలంగాణ ప్రగతి ప్రస్తుత తెలంగాణ ప్రగతిని ప్రజలకు కళ్లకు కట్టేలా ప్రతిబింబించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పెద్ద ఎత్తున జరుపుకుంటూ సాధించిన తెలంగాణ ఏవిధంగా ఉందో ప్రజలకు అర్థమయ్యే విధంగా కార్యక్రమాలను నిర్వహించుకోబుతున్నామని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు కమీషనర్ రూపకల్పన చేశారని, 21 రోజుల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలు కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో అమలుపరచాలని, బల్దియా తరుపున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను డిజిటల్ తెరలపైన ప్రదర్శించడం జరుగుతుందని, ప్రభుత్వం సూచించిన విధంగా ఈ నెల 16న నిర్వహించనున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, ఉపమేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి, మరుపల్లి రవి, సురేష్ జోషి, పల్లం పద్మ, బస్వరాజు, శిరీష, ఈదురు అరుణ, విక్టర్, గుండు చందన, ఇమ్మడి లోహిత, జన్ను శోభారాణి, దివ్యరాణి, ఆవాల రాధికరెడ్డితో పాటు అదనపు కమీషనర్లు అనిస్‌ఉర్ రషీద్, రవీందర్‌యాదవ్‌లతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన

నడికూడ,(ప్రభాతవార్త):




హన్మకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో 11 మంది పరీక్ష రాయగా ఇందులో 7గురు విద్యార్థులు ఉత్తీర్ణులై సీటు పొందిన విద్యార్థులకు సర్పంచ్ సదానందం అభినందించారు.ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు నికిత, స్నేహ, దీక్షిత, తిరుమల, ఐశ్వత, అమూల్య,హిమేష్,చంద్రలు ఎంపిక కాగా వీరి విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పి.సంపత్‌రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు పి.రాజు, స్వరూప,సతీష్,మహేందర్,సునీత,కవిత ఉపాధ్యాయ బృందాన్ని సర్పంచ్‌తో పాటు పలువురు ప్రశంసించారు.

## పులిగిల్లలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ సదానందం

నడికూడ,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో సర్పంచ్ పాలకుర్తి సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయ్యాల కవిత లింగమూర్తి,వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ నల్ల నిర్మల రాజిరెడ్డి,రైతు సమన్వయ సమితి సభ్యులు లక్ష్మణరావు,బొమ్మనమైన రవిందర్,గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య తెలంగాణగా నిర్మించుకోవాలి



కురవి, జూన్2, (ప్రభాతవార్త)

విద్యార్థి ఉద్యమ నాయకుల బలిదానాలతో సాదించుకున్న రాష్ట్రాన్ని సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణగా నిర్మించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రసాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన నల్లు సుధాకర్‌రెడ్డి, గుగులోతు రవి, గుంటి సురేష్, అలువాల కార్మీక్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్న వెంకన్న, తురుక రమేష్, బసవ కొమరయ్య, బుడమ వెంకన్న, కొణతం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో కాకులబోడు పాఠశాల విద్యార్థుల ప్రతిభ




కురవి, జూన్2, (ప్రభాతవార్త)

ఇటీవల విడుదలైన గురుకులం, ఏకలవ్య ప్రవేశపరీక్షల ఫలితాల్లో కాకులబోడుతండా పాఠశాలకు చెందిన విద్యార్థులు సీట్లు సాదించడంతో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా వారికి సర్పంచ్ గుగులోతు కౌసల్యకిషన్ జ్ఞాపికలను అందజేశారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాల నుండి గురుకులాల్లో సీట్లు సాదిస్తున్నారని అందుకు తోడ్పాటు అందిస్తున్న పాఠశాల ప్రధానోపాద్యాయుడు వి.మదును, ఉపాద్యాయుడు రాజేందర్, ఎస్ఎంసి చైర్మన్ బానోత్ వాల్యాను సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే పాఠశాల అభివృద్దికి తోడ్పడిన సర్పంచ్ కౌసల్యకిషన్, ఉపసర్పంచ్ బానోత్ వీరేందర్‌లను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బద్రు, లింగన్న, శ్రీధర్, మేఘు రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట ద్వారా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



మహబూబాబాద్ రూరల్, జూన్2, (ప్రభాతవార్త)

విద్యను కొనుగోలు చేసే ఈ రోజుల్లో ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందని సర్పంచ్ సంద వీరన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎస్.రమేష్‌బాబు జెండాను ఎగురవేశారు. అనంతరం బడిబాటలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణురెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ చిరంజీవి, ఉపాద్యాయులు విష్ణువర్దన్, శ్రీధర్‌రెడ్డి, గురునాథరావు, ఉప్పలయ్య, శోభారాణి, తిరుపతి, వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రేషన్‌షాపుల బంద్



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్2, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌డీలర్ల హక్కుల సాధనకై నేటి నుండి రేషన్‌షాప్‌ల బంద్ చేస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా రేషన్‌డీలర్ల సంక్షేమ ప్రచార కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా డిసిఎస్‌వో నర్సింగరావుకు డీలర్లతో కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్‌డీలర్ల సుదీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న కమీషన్ స్థానంలో వేతనాన్ని ప్రకటించాలన్నారు. అందులో భాగంగా నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు వెంకటనారాయణ, దోనిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మరిపెడ, జూన్2, (ప్రభాతవార్త)


మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ కార్యాలయాల్లో మున్సిపాలిటి కార్యాలయంలో చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ, సొసైటిలో చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ సాగర్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, కమీషనర్ రాజు, వైస్‌చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజి ఎంపిపి వెంకన్న, మాజి ఒడిసిఎంఎస్‌చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు



కురవి, జూన్2, (ప్రభాతవార్త)

మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ రాంచంద్రునాయక్‌ల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసికూడా తెలంగాణను ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలగాని శ్రీనివాస్, ఆవేరి మోహన్‌రావు, సుధాకర్‌నాయక్, బానోత్ రమేష్‌నాయక్, బట్టు ఉప్పలయ్య, గాండ్ల సతీష్, బండి మల్లయ్య, కనకట్టి వీరన్న, దొంగల జనార్ధన్‌రెడ్డి, రమేష్‌నాయక్, బాలకృష్ణ, వెంకటప్రసాద్, మల్లారెడ్డి, తోట నారాయణ, బాలాజీ, ఉప్పలయ్య, నర్సింహచారి, శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పాత్ర మరువలేనిది



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్2, (ప్రభాతవార్త)

తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పాత్ర మరువలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శుక్రవారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక జాతీయ పార్టీగా సిపిఐ అటు ఆంధ్రాలో నష్టపోయినా తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి నెరవేర్చిందన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంపి, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి, తెలంగాణ కోసం మొట్టమొదటగా పాదయాత్ర చేసింది సీపీఐ మాత్రమే అన్నారు. కొట్లాడి సాదించిన తెలంగాణలో పాలన నలుగురి చేతుల్లో బందీ అయిపోయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారధిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్లవెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, వీరవెల్లి రవి, లింగ్యానాయక్, మేక వీరన్న, వంకాయలపాటి చిరంజీవి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియాగాంధీ కృషిఫలితమే



మహబూబాబాద్ రూరల్, జూన్2, (ప్రభాతవార్త)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు చేస్తున్న ఉద్యమ పోరాటాల ఫలితంగా ఆనాటి యూపిఏ చైర్‌పర్సన్, కాంగ్రెస్‌పార్టీ అధినేత సోనియాగాంధీ కృషిఫలితమే స్వరాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పురస్కరించుకొని సంబరాలతోపాటు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దానిలో భాగంగా రెడ్యాల గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెసన నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ శ్రీనివాస్‌యాదవ్, ఉడుముల సురేందర్‌రెడ్డి, సామ రాజవర్ధన్‌రెడ్డి, నూకల రవి, బోయిన నరేష్, దేవేందర్, మధు, గణేష్, వీరేందర్, బాబ తదితరులు పాల్గొన్నారు.

-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.. మండలంలోని వివిధ గ్రామాలల్లో భారత రాష్ట్రసమితి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సిడిపిఓగా శిరీష

మరిపెడ, జూన్2, (ప్రభాతవార్త)



మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారినిగా విధులు నిర్వహిస్తున్న కె.శిరీషకు అరుదైన గౌరవం దక్కింది. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవితల చేతుల మీదుగా ఉత్తమ సిడిపివోగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అభినందనలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక

నెల్లికుదురు, జూన్ 2, ప్రభాతవార్త








మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద ప్రభుత్వం కార్యాల యాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను వ్రరష్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించి, ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకను నిర్వహించారు. కాగ మండల తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ యోగీశ్వర్‌రావు జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, పోలీస్‌స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గుగులోతు రాము, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెళ్ళియాదగిరిరెడ్డి, మండలంలోని అయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, మండలంలోని వివిద కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. అయా కార్య క్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయ కులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో..

నర్సింహులపేట ః తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మంగిలాల్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వివేక్, సబ్‌స్టేషన్లో ఏఈ పాండు, పిఏసిఎస్‌లో చైర్మెన్ సంపెట రాము, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ రజితరెడ్డిలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి ః ప్రభుత్వ నూతన మండలంగా ఏర్పాటు చేసిన తరువాత తొలిమండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కాగ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దిలావర్ మహామ్మద్ అబిద్ అలీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, మండలంలోని వివిద కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు వద్దిరాజు కిషన్, స్థానిక సర్పంచ్ దార్ల రాంమ్మూర్తితోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరు మిగిలిచ్చినందుకు దశాబ్ది ఉత్సవాలా..? : మాల మహానాడు

నెల్లికుదురు, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంకోసం చేసిన పోరాటంలో మాల మహానాడు ప్రత్యక్ష పోరాటంలో ముందుండి రాష్ట్రాన్ని సాధించుకునే వరకు విశ్రమించలేదని, కానీ తెలంగాణ వచ్చాక మాలజాతికి కన్నీరు మిగిలిచ్చినందుకు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలా అని జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలీట్‌బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జాతీయ మాలమహానాడు మండల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఏఒక్క దళితుడు అనందంగా లేదన్నారు. ప్రభుత్వం దళితులకు ఇస్తానన్న 3 ఎకరాల భూమి ఏమైందన్నారు. దళిత ముఖ్యమంత్రి ఏమైందన్నారు. దళితులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇలా అనేక విధాలుగా దళితులు ఇబ్బందులు పడ్తుంటే దశాబ్ది ఉత్సవాలు చేసుకోవడంలో దళితులకు ఏమాత్రం అనందం లేదన్నారు. మండల కేంద్రంలో దళితులకు దళితబంధు పథకం, డబుల్‌బెడ్ రూంలు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమా ? లేక ప్రజాప్రతనిధుల లోపమా..! లేక మాల జాతిని అనగతొక్కెందుకు ప్రయత్నమా..! నియోజకవర్గ బాద్యులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోవు రోజుల్లో మాలల సత్తాచూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, బాణాల సంజీవ, బూర్గుల రజిని కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు పత్తి దర్గయ్య, గార రామచంద్రు, గార వెంకన్న, ఇట్టిమల్ల యాకోబు, బాణాల వీరన్న, పత్తి నర్సయ్య, గార వరుణ్, మయ్య సిద్దార్ద తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం మరువలేనిది

తొర్రూరు రూరల్, జూన్2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు చేసిన త్యాగం మరువలేనిదని ఆర్డివో రమేష్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్యలు అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, కమీషనర్ సింగారపు కుమార్, సిఐ సత్యనారాయణ, ఎస్సై గండ్రాతి సతీష్, తహశీల్దారుతో కలసి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎందరో అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని అన్నారు. వారి త్యాగాలు ఎప్పుడు మరువలేమన్నారు. డివిజన కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఈ రంజిత్, ఫ్లొర్‌లీడర్ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంటన కట్ట స్వామి, కౌన్సిలర్‌లు శంకర్, కొలుపుల శంకర్, నాయకులు గుండాల నర్సయ్య, జైసింగ్, దొంగరి శంకర్, అనిల్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి దేవదాస్ రాష్ట్ర ప్రజలకు, రైతులకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ వీరవత్తిని కమలాకర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు సత్తు వెంకట్‌రెడ్డి, పన్యాల ప్రమీల, సిఈవో నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలు పట్టించుకోనందుకు సమ్మెబాట - రేషన్ డీలర్లు

నెల్లికుదురు/నర్సింహులపేట, జూన్ 2, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ తెచ్చుకున్న 10సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికి, మే 22న ప్రభుత్వం డీలర్ల సంఘం జేపీసీతో చర్చలు జరిపి వారంలోగా జీవో ఇస్తామని చెప్పి ప్రభుత్వం మాట తప్పినందున జేసి పిలుపు మేరకు తాము నేటి నుండి సమ్మెబాటు పడ్తున్నట్లు నెల్లికుదురు, నర్సింహులపేట మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రాజేష్ నాయక్, గడ్డి వెంకట్‌రెడ్డి అయా మండలాల్లో ఓ ప్రకనటలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీలర్లు ఎల్లారెడ్డి, కొయ్యేడి వెంకన్న, పొన్నం ప్రభాకర్, మాశెట్టి విజయ, గుండాల బిక్షం, శ్యామ ధర్మారెడ్డి, శ్రీధర్, వీరస్వామి, శిరీష, ప్రమీల, రేణుక, వెంకట సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి రైతు దినోత్సవంను విజయవంతం చేయాలి

నెల్లికుదురు, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ సాధించుకున్న 10సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రభుత్వ నిర్వహించే దశాబ్ది ఉత్సవంలో మొదటి రోజు నేడు నిర్వహించే రైతు దినోత్సవంనకు మండలంలోని రైతులు అయా రైతుల వేధిక వద్ద నిర్వహించే రైతు దినోత్సవంనకు హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు, నైనాల గ్రామ రైతుబందు కన్వీనర్ యాసం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీత వేస్తుందన్నారు. రైతు బంధు, రైతు బీమా, పంటల పెట్టుబడి ఎకరాకి రెండు పంటలకు రూ.10వేలు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్, పంటలకు గిట్టుబాటు ధరకోసం కొనుగోలు కేంద్రాలు ఇలాంటి ఏ రాష్ట్రంలో లేనటువంటి పథకాలను రైతులకోసం మహానీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆహర్నిషలు శ్రమిస్తున్నాడన్నారు. అందుకే రైతులు రైతు దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సోనియాగాంధీ వల్లే తెలంగాణ కల సాకారం

తొర్రూరు రూరల్, జూన్2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో 60ఏళ్ల కలను సాకారం చేసిన ఘనత ఏఐసిసి అధినేత సోనియాగాంధీకే దక్కుతుందని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్ అన్నారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిరాభవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించగా పార్టీ జెండాను మండలపార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం హామ్యానాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది విద్యార్థులు బలిదానాలు చేయడంతో చలించిపోయిన సోనియాగాంధీ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో నష్టపోతుందని తెలిసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందాడి అశోక్‌రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్, జాటోత్ రవి, దీకొండ మధుగౌడ్, ఎండి షరీఫ్, కాసర్ల రవి, అశోక్‌రెడ్డి, వెంకటాచారి, రావులమ్మ, రంగయ్య, బిక్షపతి, చంద్రమౌళి, ఐలయ్య, కృష్ణ, అభిరామ్, అమర్‌సింగ్, శ్రీధర్, సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ ఏర్పాటు ద్వారా రాష్ట్ర ప్రజలు ఆశించిన ఆకాంక్షలను నెరవేర్చాలని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి సా ్వమిలు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ కృషితో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ వేడుకను పురస్కరించుకొని మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బానోతు రమేష్‌నాయక్, జానపద కళాకారుడు పంజరబోయిన శ్రీనివాస్‌లను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, యాకుబ్‌పాషా, శివరాత్రి సంపత్, పూనెం యాకయ్య, ఎలికట్టె వెంకన్న, వాంకుడోతు కొమ్మాలు, రాసమల్ల యాకయ్య, భద్రాసింగ్, కన్నెబోయిన వెంకన్న, తండ యాకాంబ్రం, ముత్యం వెంకన్న, మండల మల్లేష్, ఎలమందీ శ్రీనివాస్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెరువు శిఖం భూములను కాపాడాలి

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త



గూడూరు శివారులోని కోడిచెరువు శిఖం భూములను ఆక్రమణదారుల బారి నుండి కాపాడాలని ఆ చెరువు ఆయకట్టు దారులు పానుగంటి నర్సయ్య , జున్నూరు వెంకన్నలు కోరారు. ఈమేరకు శుక్రవారం గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసారు. కోడి చెరువు కింద 350 ఎకరాలు సాగవుతున్నదని, దీనిపై ఆధారపడి గూడూరు, బ్రాహ్మణపల్లి, ఏపూరు, మచ్చర్ల గ్రామాల రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. సర్వే నంబర్ 417లో సుమారు 131 ఎకరాల విస్తీర్ణం గల చెరువు చుట్టుపక్కల ఉన్న రైతులతో పాటు కొంతమంది దళారులు చెరువు భూమిని ఆక్రమించుకొని మట్టితో చదును చేసి ప్లాట్లుగా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని తమ వినతిపత్రంలో ఆరోపించారు. ఇదే క్రమంలో గురువారం రాత్రి కూడా జాతీయరహదారి వెంబడి రోడ్డు వేసి ప్లాట్ల కోసం మట్టిని పోసి చదును చేసు ్తండగా రైతులు గమనించి తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు పానుగంటి నర్సయ్య, వెంకన్న తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కోడి చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని, చట్టు ట్రెంచ్ కొట్టాలని కోరారు. శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఇంకా నూకల ఉపేందర్, కుంచపు యాదగిరి ఉన్నారు.


# గూడూరులో రాష్ట్ర అవతరణ దినోత్సవం



గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని గూడూరు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు కూడా శుక్రవారం శ్రీకారం చుట్టారు. అవతరణ దినోత్సవంలో భాగంగా గూడూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతి కార్యాలయాలు, పాఠశాలలతో పటు పలు సంస్థల వద్ద జాతీయ జెండాలను ఎగురువేసారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బానోతు సుజాత జాతీయజెండాను ఎగురవేయగా జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిడిఓ రోజారాణి, వైస్ ఎంపిపి ఆరె వీరన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పిఎసిఎస్ వద్ద చైర్మన్ చల్ల లింగారెడ్డి, గ్రామపంచాయతి కార్యాలయంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, తహసిల్ కార్యాలయం వద్ద తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు జాతీయ జెండాలు ఎగురవేయగా మిగిలిని అన్ని కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పొనుగోడులో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామంలో నూతనంగా నిరి ్మంచిన దుర్గమ్మ, బద్దిపోచమ్మ ఆలయాల్లో అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్టాపనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా గతంలో ఉన్న హనుమాన్ గుడిలో నూతనంగా ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకను కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 1 నుండి గ్రామంలో ఉత్సవ వేడుక కొనసా గుతున్నది. ప్రతినిత్యం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం అష్టలక్ష్మి సామూహిక పూజలు భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహించారు. ఒకేసారి మూడు వేడుకలను గ్రామంలో నిర్వహిస్తున్న క్రమంలో మైకుల ద్వారా అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు మారు మ్రోగుతుండడంతో గ్రామంలో ఆధ్యాతి ్మక సందడి నెలకొంది. రెండు రోజుల పాటు నిర్వహించిన పూజలు, ప్రతే ్యక కార్యక్రమాల అనంతరం ఈనెల 3న దుర్గామాత, పోచమ్మతల్లి విగ్రహాలను ఆయా ఆలయాల్లో ప్రతిష్టించడంతో పాటు హనుమాన్‌గుడిలో ధ్వజస్థంభాన్ని కూడా ప్రతిష్టించనున్నారు. ప్రతిష్టాపన వేడుక తర్వాత ఈనెల 5న తల్లులకు బోనాల సమర్పించు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

## ఎంపిడిఓకు ఉత్తమ అధికారి అవార్డు

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

గూడూరు ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ రోజారాణి ఉత్తమ అధికారిణిగా అవార్డు అందుకున్నారు. ఈమేరకు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా ఎంపిడిఓ ప్రశంసాపత్రం అందుకున్నారు. కాగా తమ ఎంపిడిఓ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందడం పట్ల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

## రాష్ట్రస్థాయి ప్లీనరీకి తరలిరావాలి

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో ఈనెల 4 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎంసిపిఐయు పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ కోరారు. ఈమేరకు శు క్రవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్లీనరీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు హాజరు కానున్న ఈ ప్లీనరీలో కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధివిధానాలపై చర్చించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాటాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య,స్వామి పాల్గొన్నారు.

## కేసముద్రంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కేసముద్రం మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు జాతీయ జెండాలను ఎగురవేసి అమరవీరుల స్థూపం వద్ద మార్కెట్ చైర ్మన్ నీలం సుహాసిని దుర్గేష్, సర ్పంచ్ భట్టు శ్రీనివాస్, ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, వైస్‌ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, రైతుబందు కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నజీర్‌అహ్మద్, శ్రీనివాస్‌లు తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కొరకు ప్రాణత్యాగం చేసిన అమరులను నిరంతరం స ్మరించుకోవాల్సి న అవసరం ఉందన్నారు.

## గంగారంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

గంగారం, జూన్ 2, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలోని గంగారం మండలంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత ్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు స్థానిక తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి జాతీయ జెండాను ఎగురవేసారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని పాఠశాలల్లో, పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేసారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బావురుగొండలో బోరు వేయించిన ఎమ్మెల్యే

గంగారం, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని బావురుగొండలో నీటి ఎద్దడి నివారణకు ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బోరు మంజూరు చేసారు. ఈమేరకు శుక్రవారం గ్రామంలో బోర్‌పంపు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమలు మాట్లాడుతూ బావురుగొండ గ్రామంలో నెలకొని ఉన్న నీటి ఎద్దడి గురించి, వేసవిలో దీని వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఎమ్మెల్యే సీతక్క ధృష్టికి తీసుకుపోగా వెంటనే గ్రామంలో బోర్‌వెల్ వేయించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బోర్ ప్రారంభ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు అవార్డు

గంగారం, జూన్ 2, ప్రభాతవార్త



గంగారం మండల తహసిల్దార్ పద్మావతి జిల్లాస్థాయి ఉత్తమ అధికారిణి అవార్డు అందుకున్నారు. ఈమేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత ్యవతిరాథోడ్ చేతుల మీదుగా తహసిల్దార్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అధికారిణిగా అవార్డు అందుకున్న తహసిల్దార్ పద్మావతిని మండల ప్రజలు అభినందించారు.

## ఎఎస్ఐకి సేవా పతకం

కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త



కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తి పోలీస్‌శాఖ ద్వారా సేవాపతకాన్ని అందుకున్నాడు. ఈమేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్‌చం ద్రపవార్ చేతుల మీదుగా ఆయన ఈ సేవా పతకాన్ని అందుకున్నాడు. సేవా పతకం అందుకున్న ఎఎస్ఐని ఎస్ఐ తిరుపతితో పాటు సిబ్బంది అభినందించారు.

## విప్లవోద్యమాన్ని ప్రజలే కాపాడుకుంటారు

గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త

ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపడానికి జరుగుతున్న భారత విప్లవ ఉద్యమాలను ప్రజలే కాపాడుకుంటారని సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు పూనెం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సానుభూతిపరురాలు బొమ్మెజు సరస్వతి సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు విప్లవోద్యమంలో భాగస్వాములై విప్లవ పార్టీల కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకుంటారన్నారు. విప్లవ కార్యకర్తలను పట్టుకొని హింసించడానికి చోటు చేసుకున్న ఎనో ్న చర్యలను ప్రజలు ఎదుర్కొని కాపాడారన్నారు. పాలకవర్గాలు గిరిజన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పట్ల నిర్లక్ష ్యం చేస్తున్నాయన్నారు. ప్రపంచీకరణ కుట్రలో భాగంగా కులాల మధ్య అడ్డుగోడలు కడుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంత విప్లవోద్యమంలో మండలంలోని మట్టెవాడ గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. సరస్వతి మరణం మట్టెవాడ గ్రామానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటన్నారు. ఆమె చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్యతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదాం

## రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**మహబూబాబాద్, జూన్2, ప్రభాతవార్త**

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శుక్రవారం ఉదయం మొదటగా జిల్లాకేంద్రంలోని కోర్టు ముందు ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాడు ఉద్యమసారధిగా నిలబడి నేడు ముఖ్యమంత్రిగా యావత్ తెలంగాణను ఏకం చేసి ఒక్కతాటిపై నడిపించి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు సహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో కృతకృతులయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అన్ని రంగాలల్లో అభివృద్ధిని వేగవంతంగా ముందుకు తీసుకరావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థిని విద్యార్తులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలు బంజరా నృత్యం, సెల్ఫ్‌డిఫెన్స్, తెలంగాణ గీతాలపై విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చెయ్యగా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేక రాష్ట్ర సాధనకై అశువులు బాసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సత్కరిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రాణ త్యాగాలపైనే తెలంగాణ నిర్మాణం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ ఉద్యోగులు 45మందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. వివిధ శాఖలు దశాబ్ధకాలంగా సంక్షేమ ప్రగతిపై చేపట్టిన అభివృద్ధిపై ఐడిఓసిలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ప్రదర్శించడంతో మంత్రి, కలెక్టర్, జెడ్పిచైర్‌పర్సన్, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎస్పి, అధనపు కలెక్టర్‌లు, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ, జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ, పట్టుపరిశ్రమశాఖ, వ్యవసాయ, మత్స్యశాఖలు, స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారుచేయబడిన ఉత్పత్తులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్), జిల్లా పోలీస్‌శాఖల, సఖి కేంద్రం వన్ స్టాప్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించి పరిశీలించారు. జిల్లా అభివృద్ధిలో తొడ్పాటు అందిస్తూ వారు చేస్తున్న కృషిని అభినందించారు. సిఎం కప్-2023 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో వాలీబాల్‌లో ద్వితీయస్థానం సాదించిన అమ్మాయిల జట్టును మంత్రి అభినందించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని, జిల్లాకు, రాష్ట్రానికి పెరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఏర్పాటు చేసిన తేనేటి విందులో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ పండుగ బతుకమ్మను తయారుచేసి విద్యార్థినిలు తివర్ణపతాక రూపంలో దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్శణగా నిచారు. ఈ అవతరణ వేడుకల్లో ఏసిఎల్‌బి అభిలాష అభినవ్, ఏసి రెవెన్యూ డేవిడ్, ఆర్డివో కొమురయ్య, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, బిఆర్‌ఎస్ ఫ్లొర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









## కలెక్టర్, ఎస్పి కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు





**మహబూబాబాద్, జూన్2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కె.శశాంక, జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి శరత్‌చంద్రపవార్‌లు జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షల కోట్ల అవినీతిలో కెసిఅర్ కుటుంబం

## బిడ్డ లిక్కర్ స్కాంలో కొడుకు ఐటిలో దోచుకుంద్రు

## జమ్ముకాశ్మీరు మాజీఉప ముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్




**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

9సంవత్సరాల కెసిఅర్ పాలనలో కెసిఅర్ కుటుంబం లక్షలకోట్ల అవినీతికి పాల్పడిందని జముమకాశ్మీరు మాజీ ఉపముఖ్యంత్రి నిర్మల్ సింగ్ తీవ్రస్థాయిలో అరోపించాడు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ప్రారంబానికి ముందు అయన తెలంగాణ రాష్ట్రం కోసం 1280మంది యువకులు అత్మబలిదానాలు చేసుకుంటే రాష్ట్ర ఏర్పడిందని బలిదానాలు చేసుకున్న యువకులకు శ్రద్దాంజలి ఘటించాడు. అనంతరం నిర్మల్ సింగ్ మాట్లాడుతూ కెసిఅర్ బిడ్డ 100కోట్లలిక్కర్ స్కాంలో ఉండగా కొడుకు కెటిఅర్ ఐటి మంత్రిగా ఉండి దోచుకుంటున్నాడని కెసిఅర్ కుటంబానికి వేరే పనిలేదని దోచుకోవడమే ఏజెండా పెట్టుకుని కుటంబం లక్షల కోట్లు అవినీతికి పాల్పడి దోచుకున్నారు ఇంకా అదే పనిలోనే ఉన్నారని ప్రజలు ఈ కుటంబపాలనను ఈ కుటంబఅవినీతిని చూస్తున్నారని అందుకు ప్రజలు వచ్చెఎన్నికలో డబుల్ ఇంజన్ సర్కార్‌నే ఎన్నుకుంటారని స్పష్టం చేశారు. తెలంగాణకు కేంద్రం అనేక నిదులను నేషల్ హైవేరోడ్లకు ఎరువుల కర్మాగారం ఈ9ఏండ్లలో నరేంద్రమోడి ప్రభుత్వం తెలంగాణకు అన్నివిదాలుగా సహకరిస్తూ ఇంకాఅదనంగా కూడా ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంను అప్పుల కుప్పగా చేశాడని తెలంగాణ ప్రజలు తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయని అనుకుంటే ప్రజల బతుకులు మాత్రం మారలేదు. మారిందల్లా కెసిఅర్ తోపాటు అయన కుటంబాలు లక్షల అవినీతి, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు గాని అకుటంబంలోని వారికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. 33జిల్లాలో మహబూబాబాద్ జిల్లా వెనకబడిన జిల్లా గిరిజనులు అదికంగా ఉన్నారని పోడు రైతులకు నేటికి పట్టాలు ఇవ్వలేదన్నారు 9ఏండ్లలో నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను వివరించాడు. 370 అర్టికల్‌ను రద్దుచేసిన ఘనత బిజెపికే దక్కిందన్నారు. దేశంలో టెర్రరిజం నక్సలిజం అదుపులో ఉంది అంటే అది బిజెపి చొరవేనన్నారు. ప్రపంచంలోనే బారతదేశం అబివృద్దిలో 5వస్థానంలో ఉన్నది అంటే అది నరేంద్రమోడి ఘనతేనన్నారు. తెలంగాణ అన్నివిదాలుగా అభివృద్ధిచెందాలి అంటే డబుల్ ఇంజన్‌సర్కార్‌రావాలని ప్రజలు అదరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లాఅద్యక్షుడు రామచందర్‌రావు, గిరిజన యువమోర్చా రాష్ట్రఅద్యక్షుడు హుస్సేన్‌నాయక్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి యేపేసీతయ్య చీకటి మహేష్‌గౌడ్, వల్లబువెంటేశ్వర్లు ,అకులశ్రీనివాస్ ,శ్యాంసుందర్‌శర్మ, మోసంగి మురళీ, సింగారపు సతీష్, పల్లెసందీప్, మల్లం యశ్వంత్, పసుపులేటి నవీన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం,
పలిమెల, మహదేవ్‌పుర్

జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల,
దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్

మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర

సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364